19 ANNIVERSARY YEAR

నేటిధాత్రి

19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు

మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

Scan QR to hear and read this news in our Natidhatri

Wednesday | 13-03-2024 | Vol: 19 | Issue: 293 | Pages : 8 | Rs 6.00




## No People can be seen in Quarries


# Illegal World of Mining Mafia





Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888


- No people can be seen in quarries
- Unjust business in the name of granite.
- Irresistible violations in mining
- Nobody cares POT act.
- Innocent farmers becoming victims
- Elagandula tank gradually lost its existence due to irregular mining
- Drinking water tank since centuries lost its identity
- Tank filled with full of dust causing environment pollution
- Deceiving farmers and causing health problems to people
- Nobody challenge the mining mafia rule.
- Granite became illegal world




Hyderabad, Netidhthri :

Really speaking mining has become an illegal world and if observes granite mining is nothing but hell. Some poor people continue in this mining work even not caring for their lives. Some other people those who have lands just beside these mines without knowing the facts putting their lands in the hands of

8



# "బాపు" రే బాప్ భూములన్నీ అమ్మేస్తివి "మసం మేలేస్తివి"



- జంగ్ సిపాయి భూములనే కొల్లగొట్టేశాడు?
- తాడిని తన్నేవాడు ఒకడుంటే వాడి తలదన్నే వాడు ఇంకొకడు వస్తాడని గ్రహించలేకపోయాడు
- తన అక్రమాల కందువాను "సీఎం రేవంత్ రెడ్డి" కి చుట్టడానికి పార్టీ మారతాడట ఎంత పెద్ద ప్లాన్ వేశాడో "బాపు"రే బాప్




మీ "నేటిధాత్రి"లో ఎక్స్ క్లూజివ్ గా

19 ANNIVERSARY YEAR
www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
YouTube
19 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి
18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న
శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.
-ఎడిటర్


# నేటిధాత్రి ®

నిష్పక్షపాత వార్తల నిజరూపం

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES


19 ANNIVERSARY YEAR
www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
YouTube
19 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి
18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న
శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.
-ఎడిటర్


బుధవారం 13-03-2024 సంపుటి : 19 సంచిక : 293 పేజీలు : 8 రూ॥ 6.00

# హైదరాబాద్‌లో ఇల్లు కొంటున్నారా?

## బుల్డోజర్లు ఎప్పుడైనా రావచ్చు?






ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive











- ▶▶ గేటెడ్ కమ్యూనిటీలని గ్రేట్ గా ఫీల్ అవ్వకండి?
- ▶▶ ఫ్రీ లాంచ్ ఆఫర్లు అనగానే మోసపోకండి?
- ▶▶ ఫామ్ ల్యాండ్స్ అనగానే ఆశపడకండి?
- ▶▶ మీరు చెల్లించే సొమ్ము మీ చెమట కష్టమన్నది మర్చిపోకండి
- ▶▶ పబ్లిసిటీ స్టంట్ లను చూసి మీరు స్టంటులు వేయించుకునే దాకా తెచ్చుకోకండి
- ▶▶ భూమి పూజ రోజు వచ్చిన సెలబ్రిటీలను చూసి ఆకర్షితులు కాకండి
- ▶▶ బ్రోచర్లు చూసి ఆకర్షితులయ్యారా?
- ▶▶ ఆ స్థలాలు ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవచ్చు.
- ▶▶ తస్మాత్ జాగ్రత్త...రియల్ మోసగాళ్లున్నారు.
- ▶▶ అక్రమ భూములంటగడతారు! జారుకుంటారు.




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
(మార్క్ విశ్లేషణ)
8297779999 , 9908658888







**ఆ కంపెనీలపై త్వరలో వరుస కథనాలు...మీ "నేటిధాత్రి" లో...**




నిష్పాక్షిక వార్తల నిజరూపం

# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

బుధవారం | 13-03-2024 | సంపుటి : 19 | సంచిక : 293 | పేజీలు : 8 | రూ॥ 6.00

## టీ-సేఫ్ యాప్‌ను ప్రారంభించిన సీఎం



హైదరాబాద్, నేటిధాత్రి:
మహిళల ప్రయాణ భద్రత పర్యవేక్షణకు ఉపయోగపడే టీ-సేఫ్ యాప్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాల యంలో ప్రారంభించారు. %ఉ-చూఖీజు% ద్వారా మహిళల భద్రత, ప్రయాణ పర్యవేక్షణ సేవలను తెలంగాణ పోలీ సులు పర్యవేక్షించనున్నారు. అన్ని రకాల మొబైల్ ఫోన్‌లకు అనుకూలంగా టీ-సేఫ్ యాప్‌ను రూపొందిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రంజాన్ మాస
# శుభాకాంక్షలు

హైదరాబాద్, నేటిధాత్రి:
రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సిఎంఓ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణనిస్తుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, వారి సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి, వారి అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో జరిపే ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలతో ప్రజల మధ్య శాంతి, సామరస్య భావనలు వెల్లివిరుస్తాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



# ఈ చవట దద్దమ్మలకు
# కరెంట్ సక్కగ ఇయ్యొస్తలేదా

- కరీంనగర్ పోరాటాల పురిటిగడ్డ..
- రైతుబంధు అంటే చెప్పుతో కొడతం అంటున్నరు..
- ముఖ్యమంత్రి మాట్లాడే భాష ఇదేనా?
- కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగిన కేసీఆర్

కరీంనగర్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ కదనభేరి సభలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. మంచినీటి, సాగునీటి సరఫరాలో, కరెంటు సప్లయ్‌లో, ప్రజా సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టకపోతే వాళ్లలో నిర్లక్ష్యం, అహంకారం మరింత పెరుగుతుందని ఓటర్లను హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో గులాబీ జెండా ఎంత బలంగా ఎగిరితే.. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన అంత బలంగా, కాపలాదారుగా కొట్లాడుతుందని భరోసా ఇచ్చారు.

కరీంనగర్ కదనభేరి సభలో కేసీఆర్ ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'రాష్ట్రంలో మంచి నీళ్లకు, కరెంటుకు ఎందుకు సమస్యలు వస్తున్నయో నాకు అర్థం కావడం లేదు. మేం ఎంతో శ్రమించి ఇంటింటికి మంచి నీళ్లు ఇవ్వడం కోసం మిషన్ భగీరత పథకం తీసుకొచ్చినం. ఆదిలాబాద్ గోండు గూడెం నుంచి నల్లగొండ లంబాడీ తండా దాకా అందరికీ మంచినీళ్లు అందేలా చూసినం. బ్రహ్మాండంగా మంచినీటి సరఫరా చేసినం. ఇప్పుడున్న ప్రభుత్వానికి ఆ పథాకాన్ని నడిపే తెలివిలేదా..? ఎందుకు మిషన్ భగీరథలో సమస్యలు వస్తున్నయ్..?' అని ప్రశ్నించారు.

'నేను ముఖ్యమంత్రి అయినప్పుడు ఏడాదినర్థం తిరగకుండానే కరెంటు పరిస్థితిని చక్కదిద్దినం. ఒక రెప్పపాటు కూడా కరెంటు పోకుండా రాష్ట్రంలో అన్ని వర్గాలకు కరెంటు ఇచ్చినం. దాంతో 24 గంటలు రైతులకు ఉచితంగా కరెంటు వచ్చింది. రైతు బంధు ఇచ్చినం. కరోనా వచ్చి కాటేసినా రైతుబంధు ఆపలే. ఇయ్యాల ఆ రైతుబంధు ఏసుడు చేతనైతలేదా..? కేసీఆర్ జర్ర ముఖం మల్పంగనే కట్క బంద్‌జేసినట్టు కరెంటు బందైతదా..? మేం తొమ్మిదేళ్లు ఇచ్చింది ఇయ్యాల ఈ చవట దద్దమ్మలకు ఇయ్యొస్తలేదా..?' అని కేసీఆర్ నిప్పులు చెరిగారు.

'ఇయ్యాల మళ్ల మీరు ఆళ్లకే ఓటేస్తే నష్టపోతరు. మేం రైతుబంధు ఎయ్యకపోయినా.. కరెంటు సక్కగ ఇయ్యకున్నా.. తాగునీటి, సాగునీటి సరఫరా సక్కగ లేకున్నా.. మోటర్లు కాలబెట్టినా.. పొలాలు ఎండబెట్టినా.. జనం మళ్లీ మనకే ఓటేసింద్రని ఆరు గ్యారంటీలకు ఎగనామం పెడ్తరు. ఈ టైమ్‌లో మీరు కర్రు కాల్చి వాతపెట్టకపోతే వాళ్లలో నిర్లక్ష్యం వస్తది. అహంకారం పెరుగుతది. ఇయ్యాల చెప్పుతో కొడుత అన్నోడు రేపు నిజంగనే కొడుతడు. ఇట్ల మోసపోదామా..? లేదంటే గులాబీ జెండా ఎగరేసి మన ఎంపీలను గెలిపించి ముందుకు పోదామా..? ఇది మన తెలంగాణ సమాజం బాగా ఆలోచించాలె. ఈ లోక్‌సభ ఎన్నికల్లో గులాబీ జెండా ఎంత బలంగా ఎగిరితే ప్రజల పక్షాన కాపలాదారులుగా అంత బ్రహ్మాండంగా ముందుకుపోతం' అని కేసీఆర్ భరోసా ఇచ్చారు.

### కరీంనగర్ పోరాటాల పురిటిగడ్డ..

'ఆ రోజు నాకున్న పదవులన్నీ విసిరివాళ్ల మోఖానపడేసి తెలంగాణ కచ్చితంగా నిలబడాలి.. కలబడాలి.. సొంత రాష్ట్రం కావాలి.. సొంత రాష్ట్రమైతే తప్ప దిక్కులేదని.. ఒక్కడిగా.. సైన్యంగా.. పిడికెడు మందితో జై తెలంగాణ అని బయలుదేరినం. హైదరాబాద్‌లో చర్చోపచర్చలు. ప్రజల్లోకి వెళ్లాలి.. ప్రజాగర్జన కావాలి. బ్రహ్మాండమైన చైతన్యవంతులైన ప్రజలున్న జిల్లా కరీంనగర్ జిల్లా. ఇది పోరాటాల గడ్డ. ఇక్కడి నుంచే ప్రారంభించాలని చెప్పి ఇదే ఎస్సారార్ కళాశాల మైదానంలో.. ఇదే రాత్రి సమయంలో మే 17న 48 డిగ్రీల ఎండ. అయినా తెలంగాణ ఉద్యమం కోసం ఊపిరిలూదాలని వస్తే ఆ నాడు వస్తే తెలంగాణ జెండాను ఆకాశమంత ఎత్తు ఎత్తిన గడ్డ ఈ గడ్డ. ఈ కరీంనగర్ గడ్డ మట్టినే బొట్టుగా పెట్టుకొని.. పిడికిలెత్తి కార్యాచరణ చెప్పి ఉద్యమం కోసం బయలుదేరిన. ఆ తర్వాత కథంతా మీకు తెలుసు. ముందుండి మీరే నన్ను నడిపించారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ఎటువంటి పార్టీ. మాతోని నువ్వు గెలిచినవ్ కేసీఆర్.. నీ లెక్కేది.. బిషాద్ ఏంది అని మాట్లాడితే ఆ నాడు కేంద్రమంత్రి పదవి, ఎంపీ పదవి నేలకేసి కొట్టి రార నా కొడకా కరీంనగర్‌కు అని మళ్లీ ఇక్కడికి వచ్చిన. ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారో.. ఎన్ని మాయోపాయాలు చేశారో.. మొత్తం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని గింగిరాలు కొట్టిందే నాకంటే మీకే తెలుసు. బ్రహ్మాండంగా మరోసారి ఇది పదునైన కరీంనగర్ గడ్డ బిడ్డ.. తెలంగాణ అడ్డ అనే పద్ధతిలో 2.50లక్షల మెజారిటీతో నన్ను గెలిపించి మరోసారి తెలంగాణ చైతన్యాన్ని చాటింది ఈ గడ్డ' అన్నారు.

### రైతుబంధు అంటే చెప్పుతో కొడతం అంటున్నరు..

'పరిణామాలు జరుగుతుంటయ్. మనం తెలంగాణ సాధించినం. మంచి చేసినం. కొన్ని సందర్భాల్లో అత్యాశకో.. దురాశకో.. మరోరకంగా ప్రజలు మోసపోతరు. మొన్న కూడా మోసపోయి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. ఈ రోజు వందరోజుల్లోనే ఏం జరిగిందో ప్రజలు మీందరికీ తెలుసు. ఏం మాట్లాడుతున్నరంటే.. మేం ఎక్కువ ఇస్తం. ఆరు చందమామలు పెడుతం.. ఏడు సూర్యులు పెడుతం అని మాట్లాడింద్రు. రైతుబంధు రూ.15వేలు వేస్తం.. కల్యాణలక్ష్మికి తులం బంగారం కలిపిస్తం అన్నరు. ఇవాళ నోటికి మొక్కాలి. 420 హామీలు ఇచ్చి బయలుదేరారు. ఇవాళ ఏం మాట్లాడుతున్నరు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడుతం అని ఓ మంత్రి మాట్లాడుతున్నడు. నేను చెప్పిన బిడ్డా.. రైతుల చెప్పులు చాలా బందబస్తుగా ఉంటయ్. వాళ్లు అదే పనికి ఎత్తుకుంటే మీ గతి అని చెప్పిన. రైతుల చెప్పులు బందబస్తుగా ఉండయా..? మంత్రిగా ఉన్న వ్యక్తి రైతుబంధు అడిగితే చెప్పుతో కొడుతం అంటున్నడు. ఇంకెవడో సన్నాసి ఇంకోటి అంటడు' మండిపడ్డారు.

### ముఖ్యమంత్రి మాట్లాడే భాష ఇదేనా?

'ముఖ్యమంత్రిని ఆరు గ్యారంటీలు, కరెంటు మాయమైంది.. నీళ్లెందుకు మాయమైతున్నయ్ అంటే.. ఆయన నేను పండవెట్టి తొక్కుత.. పేగులు మెడల వేసుకుంట.. పెండ మోకానికి రాసుకుంట.. చీరుత.. సంపుత.. మానవ బాంబునైత.. మట్టిబాంబునైత అని మాట్లాడుతున్నడు. ఇంత అసహనమా..? ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషనా? పద్ధతా? తెలంగాణ రాష్ట్రానికి, సమాజానికి ఇదో గౌరవమా? దయచేసి ప్రజలు ఆలోచించాలి. కరీంనగర్ గడ్డ నుంచి యావత్ తెలంగాణ ప్రజానీకానికి నేను పిలుపునిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి మానవబాంబు అయితమని మాట్లాడవచ్చునా ? మాకు మాట్లాడరాదా? తిట్టాలంటే తిట్లు తక్కువ ఉన్నయా? ఇవాళ గియాళకు మొదలుపెడితే రేపు గియాళ వరకు మాట్లాడొచ్చు. నేను మాట్లాడినా.. ఉద్యమంలో మాట్లాడాను. తెలంగాణను వ్యతిరేకించినోళ్లను దద్దమ్మలు, సన్నాసులు అన్నాను. సమైక్యవాదం.. సమగ్ర అభివృద్ధి అంటే.. సన్నాసున్నాలారా ఏదిరా అని మాట్లాడిన. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పదేళ్లలో ఒక్కరోజు, సందర్భంలో దురుసుమాటలు విన్నరా? నేను చెప్పే మాటలపై ఆలోచించాలి. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం. బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నాం' అన్నారు.




## ఆర్టీసీలో కొత్తగా 25
# ఎలక్ట్రిక్ బస్సులు

- నెక్లెస్ రోడ్డులో ప్రారంభించిన భట్టి
- ఆర్టీసీ బలోపేతంతో పాటు, రక్షణకు చర్యలు



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో టీఎస్ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చేశాయి. మంగళవారం నాడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఎలక్టిక్ర్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... 25 ఎలక్ట్రిక్ బస్సులను ఈరోజు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గతంలో ఆర్టీసీ సిబ్బంది జీతాల కోసం ఇబ్బంది పడేవారని.. ఆర్టీసీ ఆస్తులను కోల్పోతుందనే ఆందోళన ఉండేదన్నారు. ఆర్టీసీ కార్మికులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో సింగరేణి, ఆర్టీసీ సంస్థల్లోనే వేల సంఖ్యలో ఉద్యోగులు ఉంటారని డిప్యూటీ సీఎం అన్నారు. టీఎస్ఆర్టీసీ అభివృద్ధికి ప్రభుత్వ సహాయం అందుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుంటుందన్నారు. మహాలక్ష్మిగా కీర్తించే మహిళలు గౌరవంగా బస్సులో ప్రయాణిస్తున్నారన్నారు. మహిళల టికెట్ డబ్బులను ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. ఒక కార్మికుడిలా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలను మూడు నెలల్లోనే అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించేందుకు సరికొత్త బస్సులను అందుబాటులోకి తెస్తోంది. సంస్థ కొత్తగా 22 ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొచ్చింది. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ జెండా ఊపి ప్రారంభించారు. పాత మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల స్థానంలో 5వందల బస్సులు అందుబాటులోకి రానున్నాయి. అద్దె ప్రతిపాదికన తీసుకుంటున్న 5వందల ఎయిర్ కండిషన్డ్ బస్సులు...ఆగస్టు నాటికి ప్రయాణికులకు సేవలు అందించనున్నాయి. ఛార్జింగ్ కోసం బీహెచ్ఈఎల్, మియాపూర్, కంటోన్మెంట్, హెచ్‌సీయూ, రాణిగంజ్ డిపోల్లో 33 కేవీ పవర్ లైన్లను ఆర్టీసీ తీసుకుంది. నగరంలోని అన్ని రూట్లలోనూ ఏసీ బస్సులు నడవనున్నాయి. మరోవైపు ఆర్టీసీ సొంతంగా...565 డీజిల్ బస్సులు సమకూర్చుకోవాలని నిర్ణయించింది. 300 మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు, 140 ఆర్డినరీ బస్సులు, 125 మెట్రో డీలక్స్‌లు ఉండనున్నాయి. ఈ బస్సులన్నింటిలో మహిళలలు ఉచిత ప్రయాణించవచ్చు. ఇప్పటికే ఫిబ్రవరి నెలలో 100 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఇందులో మహాలక్ష్మి పథకం కోసం 90 ఎక్స్‌ప్రెస్ బస్సులను కేటాయించామన్నారు. హైదరాబాద్--శ్రీశైలం మార్గంలో తొలిసారి 10 ఏసీ రాజధాని సర్వీసులను నడుపుతున్నామన్న ఆయన, ఆర్టీసీ చాలా ఆరోగ్యంగా ఉందని, దానికి కారణం ప్రభుత్వమేనని కొనయాడారు. ఆర్టీసీ ఉద్యోగులు ఏడేళ్లుగా ఎదురు చూస్తున్న 21 శాతం ఫిట్ మెంట్ ప్రకటించినందుకు సీఎం, డిప్యూటి సీఎం, మంత్రులకి సజ్జనార్ ధన్యవాదాలు చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే చాలా కొత్త బస్సులు విడుదల చేసిందన్న ఆర్టీసీ ఎండీ, ఇప్పుడు మరో 22 కాలుష్యరహిత బస్సులు ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. కొత్త ప్రారంభించిన ఎలక్టిక్రల్ నాన్ ఏసీ బస్సులు మహలక్ష్మి పథకానికి అనుసందానం చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తుండటంతో...ఆర్టీసీ బస్సులు అన్ని కిక్కిరిసిపోతున్నాయి.



## కాంగ్రెస్ పాలనలో రైతులకు
# కన్నీళ్లే మిగిలాయి

### ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, నేటిధాత్రి:
కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయి. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై సమీక్ష చేసే సోయి ముఖ్యమంత్రి, మంత్రులకు లేకపోయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతాంగాన్ని గాలి వదిలేసి.. వ్యాపారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఢిల్లీకి డబ్బు మూటలు పంపుతున్నారని ఆరోపించారు. తక్షణమే రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి.. ఆయా జిల్లాల్లో మంత్రులు కరువు మీద సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. కర్ణాటక సీఎంతో ముఖ్యమంత్రితో మాట్లాడి.. ఆల్మట్టి నుంచి పది టీఎంసీలు నీరు విడుదల చేయించాలని సూచించారు.

అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతామన్నారు.

## దేశవ్యాప్తంగా మరో
# 10 వందే భారత్ రైళ్లు

- జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ
- వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేవంత్

న్యూఢిల్లీ/హైదరాబాద్, నేటిధాత్రి:
:ఒకేసారి దేశవ్యాప్తంగా 10 వందే భారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వర్చువల్ విధానంలో ప్రధాని మోదీజెండా ఊపి ప్రారంభించారు. వీటితో మొత్తం ఈ రైళ్ల సంఖ్య 51కి చేరుకుంది. ప్రధాని మోదీ ప్రారంభించిన రైళ్లలో సికింద్రాబాద్-విశాఖపట్నం, అహ్మదాబాద్-ముంబై సెంట్రల్, మైసూరు-డాక్టర్ ఎంజీఆర్ సెంట్రల్ (చెన్నై), పాట్నా-లక్నో, న్యూ జల్పైగురి-పాట్నా, పూరీ-విశాఖపట్నం, లక్నో-డెహ్రాడూన్, కలబురగి - సర్ ఎం విశ్వేశ్వరయ్య, రాంచీ - వారణాసి, ఖజురహో- ఢిల్లీ (నిజాముద్దీన్) ప్రాంతాలు ఉన్నాయి. ఈ రైళ్లు 45 రూట్లలో ప్రాయణించనున్నాయి. పూరీనుంచి విశాఖ, సికింద్రాబాద్ నుంచి విశాఖ మధ్య వందేభారత్ పరుగులు మొదలయ్యాయి. అహ్మదాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ రెండు సహా మొత్తం 10 కొత్త హైస్పీడ్ వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. పలు రైల్వే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన అనంతరం మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్‌పై మరోసారి విమర్శలు చేశారు. స్వాతంత్ర్యానంతరం వచ్చిన ప్రభుత్వాలు రాజకీయ స్వార్థానికి ప్రాధాన్యం ఇచ్చాయని దేశాభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. అందుకు భారతీయ రైల్వే వ్యవస్థే ఉదాహరణగా చెప్పుకొచ్చారు. దానికి భిన్నంగా పాలన చేస్తున్నట్టు వివరించారు. పలు రైల్వే ప్రాజెక్టు, వందేభారత్ ట్రైన్స్ నేటి యువత ఉజ్వల భవిష్యత్తుకు భరోసా అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి పని రైల్వేను ప్రభుత్వ బడ్జెట్‌లో చేర్చడం. దీని వల్ల ఇప్పుడు ప్రభుత్వ నిధులు రైల్వే అభివృద్ధికి వినియోగిస్తున్నామన్నారు. 10 కొత్త రైళ్లలో రెండు విశాఖపట్నం నుంచి ప్రారంభమవుతున్నాయి. దీంతో ఏపీ నుంచి వడిచే వందేభారత్ రైళ్లు మూడుకు చేరుకుంది. కొత్త రైళ్లు పూరీ-విశాఖ, సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య నడుస్తున్నాయి. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ మాట్లాడుతూ 'విశాఖపట్నం మీదుగా రెండు రైళ్లు నడుస్తున్నాయి. ఒకటి పూరీ-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్, మరొకటి సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్. పూరీ- విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. ' విశాఖపట్నం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన రెండు కొత్త రైళ్లను ప్రధానమంత్రి వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. దీంతో పాటు వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ పేరుతో ఏర్పాటు చేసిన స్టాల్స్ సహా అనేక ఇతర ప్రాజెక్టులను కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేశారు. 2010లో ఢిల్లీ నుంచి వారణాసి వరకు మొదటి వందే భారత్ రైలును ప్రధాని ప్రారంభించారు. ప్రస్తుతం భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో మొత్తం 41 రైళ్లు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. హైదరాబాద్‌లో జరిగిన వర్చువల్ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

# నేటిధాత్రి

## జిల్లాల అనుబంధం

13-02-2024 బుధవారం

## ఢిల్లీలో అర్ధరాత్రి ఎన్‌కౌంటర్ ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం అర్ధరాత్రి దాటాక జరిగిన ఎన్‌కౌంటర్ కలకలం సృష్టించింది. ఈ ఘటనలో ముగ్గురు గ్యాంగ్‌స్టర్లను పోలీసులు అరెస్టు చేశారు. ఎదురుకాల్పుల్లో గాయపడ్డ గ్యాంగ్‌స్టర్లకు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈశాన్య ఢిల్లీలోని అంబేద్కర్ కాలేజీ సమీపంలో అర్ధరాత్రి 1:30 గంటలకు ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు పోలీసులకు సైతం స్వల్ప గాయాలయ్యాయి. హాశిమ్ ముఠాకు చెందిన ముగ్గురు సభ్యులు మార్చి 9న అర్బాజ్ అనే వ్యక్తిని కాల్చిచంపారు. ఈ గ్యాంగ్‌స్టర్ల కదలికలపై పోలీసులకు సోమవారం సమాచారం అందింది. దీంతో వారిని పట్టుకునేందుకు వెళ్లగా, గ్యాంగ్‌స్టర్లు కాల్పులకు తెగబడ్డారు. దీంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు ప్రారంభించారు. ఈ క్రమంలో దుండగుల కాళ్లకు గాయాలయ్యాయి. వెంటనే వారిని పట్టుకొని ఆస్పత్రికి తరలించారు. హత్య, హత్యాయత్నం కింద కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# ముత్తారంలో కొనసాగుతున్న అక్రమ దందా



- మానేరు లో మట్టి పోసి రోజు డబ్బులు వసూలు చేస్తున్న అక్రమ దారులు
- తమకు సంబంధం లేదని పట్టించుకోని అధికారులు

**ముత్తారం, నేటిధాత్రి:**
ముత్తారం మానేరులు మళ్ళీ మొదలయ్యిన అక్రమ దందా యదేచ్చగా కొనసాగుతుంది. మానేరు లో మట్టి పోసి ప్రతి వాహన దారుని నుండి డబ్బులు వసూలు చేస్తున్న అక్రమ దారులు తమకు సంబంధం లేదని పట్టించుకోని అధికారులు... ఇంకేముంది రోజుకు మూడు పువ్వులు ఆరు కాయలుగా రోడ్డుపై వెళుతున్న వాహనాలను ఆపి డబ్బులు వసూలు చేస్తున్నారు. దీంతో లారీలలో, వ్యాన్లలో, కార్లలో, ద్విచక్ర వాహన దారలు పై వెళుతున్న వారి జేబులు కొల్లగొడుతున్నారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మట్టి రోడ్డు వేసి లక్షలు పట్టపగలే వసూలు చేస్తున్న పట్టించుకున్న వారే కరువయ్యారు. దీంతో అధికారులపై మండల ప్రజలు ఆగ్రహం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ వసూళ్లను వెంటనే నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు.

## టెన్త్ విద్యార్థులకు ప్యాడులు పంపిణీ



**చిట్యాల, నేటిధాత్రి:**
చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు ముసాపూరి రమేష్ కాకతీయ హైస్కూల్లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించారు ఇటీవలే కరెంట్ తీగలు తగిలి మృతి రమేష్ చెందారు రమేష్ జ్ఞాపకార్థం కోసం విద్యార్థులకు రమేష్ భార్య రమాదేవి వారి కుటుంబ సభ్యులు ఈనెల 18వ తేదీ నుండి జరగబోయే ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలకు పరీక్ష ప్యాడులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్ఎస్సి లో మంచి ఫలితాలు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ ఉపాధ్యాయ బృందం గుండ రమేష్ భాస్కర్ శివరాజు మధుకర్ జెట్టి పరమేశ్వరి తేజస్విని రేణుక విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు,

## నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల పోలీస్ స్టేషన్ కు నూతనంగా లిసిఐ గా భాధ్యతలు స్వీకరించిన డి మల్లేష్ ని మంగళవారం రోజున మర్యాదపూర్వక మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు ,ఈ కార్యక్రమంలో....జిల్లా నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీ కృష్ణ,జిల్లా కార్యదర్శి చిలుకల రాయకోమురు,చిట్యాల స్థానిక ఎంపీటీసీ దబ్బేట అనిల్,సీనియర్ నాయకులు పింగిలి సతీష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు చింతనిప్పుల మధు,సర్వ శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ నగర్ లో పాదయాత్ర చేసిన వెంకటేష్ గౌడ్

**కూకట్పల్లి, నేటిధాత్రి:**
124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధి లోని రాజీవ్ గాంధీ నగర్ కాలనీలోని 40 ఫీట్స్ రోడ్డులో డ్రైనేజీ సమస్యగా ఉందని కాలనీ ప్రజలు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృ ష్టికి తీసుకురాగా కార్పొరేటర్ రాజీవ్ గాంధీ నగర్ కాలనీలో పాదయాత్ర చేసి సమస్యను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నగర్ కాలనీలోని నలభై ఫీట్ల రోడ్డులో గతంలో నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ చిన్నగా ఉండడంతో నిత్యం నిండిపోయి ప్రజాలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలనీ లో నివాసాలు పెరిగినందున ప్రజల అవసరాల దృష్ట్యా పెద్ద డ్రైనేజీ వ్యవస్థ నిర్మించే విధంగా తగు చర్యలు తీసుకోవా లని సంబం ధిత అధికారులను ఆదేశించా రు. కా ర్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్. భాస్కర్,ఇంతియా జ్,ఖాజా,మ హేష్,వెంకటేష్,మహబూబ్ తదితరులు పాల్గొ న్నారు.



## బీజెపీ విజయ సంకల్ప ఆత్మీయ సమ్మేళనానికి బయలుదేరిన నాయకులు

- జెండా ఊపి బస్సును ప్రారంభించిన అర్బన్ అధ్యక్షులు సామల మధుసూదన్



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
హైదరాబాద్ సికింద్రాబాద్ ఎల్బీ స్టేడియంలో బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతోంది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిషా వస్తున్నారు ఈ సమావేశానికి భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు శ్యామల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ బూతు అధ్యక్షులు నాయకులు అధిక సంఖ్యలో విజయ సంకల్ప ఆత్మీయ సమ్మేళనానికి బయలుదేరి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో దళిత మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి బట్టు రవి అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రాంరెడ్డి ఉపాధ్యక్షులు ఉరాటి మునెందర్ తోట ఓదెలు కార్యదర్శి బొరం రాజయ్య ఓ బి సి మోర్చ అర్బన్ అధ్యక్షులు నాంపెల్లి కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నాల కొమరయ్య బూత్ అధ్యక్షులు పొన్న శ్రీనివాస్ దులం మొండయ్య మామిడి రమేష్ రసకట్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు

## చెంచు కాలనీ కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్లతిరుపతి.

**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలం లిని లక్ష్మీపురం తండా గ్రామ శివారులోని చెంచు కాలనీలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పర్యటించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, అనంతరం కాలనీ పర్యటించి కాలనీ వాసులు తో మాట్లాడి వారి స్థితి గతులను తెలుసు కొని వారి దినపరిస్థితిని చూసి ఈ సమాచారాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కి వారి పరిస్థితిని వివరించి పురిగుడిసెలో నివస్తున్నారు అన్నా సమాచారం అందించిన వెంటనే ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అక్కడ నివసిస్తున్నా 14 కుటుంబాలకు మొదటి విడతలోనే వారికి 14 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. రెండు లేదా మూడు రోజులలో కాలనికి వచ్చి సందర్శించి ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు బండి భగవాన్, మాజీ సర్పంచ్ లు ఎర్రబెల్లి భద్రయ్య పట్టేం శంకర్, జవహర్ లాల్, నాయకలక్ష్మీపురం తండా యూత్ నాయకుడు ప్రకాష్ నాయకులు గట్టు రాజు, లావుడ్య రవీందర్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 42వ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్ష

**మంచిర్యాల, నేటిదాత్రి:**
జిల్లా కేంద్రంలోని శాలివాహన పవర్ ప్లాంట్ మూసేసి గత 16 నెలలు గడుస్తున్న కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ చెల్లించకుండ యాజమాని మల్కా కొమురయ్య మొండిగా వ్యవహరిస్తు, కార్మికులకు బెనిఫిట్స్ చెల్లించకపోవడంతో భారతీయ మజ్దూర్ సంఘం ఆధ్వర్యంలో కార్మికులు శాంతియుత రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరుగుతుంది అందులో భాగంగా నేటితో 42వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు, ఇప్పటికైనా యుజమాన్యం స్పందించి కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ చెల్లించాలి,లేని పక్షంలో ఈ యొక్క ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.



## ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**భూపాలపల్లి నేటిధాత్రి:**
ఆజాదిక అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేగొండ, మండలం పండవులగుట్ట వద్ద నిర్వహించిన జియో హెరిటేజ్ అవగాహన సదస్సులో పాల్గొని, హెరిటేజ్ వాక్ ను జండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత అని మన వారసత్వ సంపదను, ఇతర వనరులను కాపాడడానికి జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పనిచేస్తుందని చెప్పారు. స్వాతంత్ర్యానికి ముందుగానే 174 సంవత్సరాల క్రితం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థ ఏర్పడిందన్నారు. పురాతన వారసత్వ ప్రదేశాలు గుర్తిస్తున్న క్రమంలో దేశంలో 90 ప్రాంతాలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించిందని అందులో మన జిల్లాలోని పాండవుల గుట్టను గుర్తించడం సంతోషకరమని అన్నారు. హిమాలయాల కంటే ముందుగానే మన పాండవుల గుట్ట ఏర్పడినట్లు చరిత్ర ఆధారాలు ఉన్నాయని తెలిపారు. చారిత్రక వారసత్వ సంపదను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని ప్రాచీన పాండవుల గుట్టను చూడడానికి చాలామంది ఇతర ప్రాంతాల నుండి వస్తారని దాని ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. పాండవుల గుట్ట లాంటి ప్రాంతాలలో జియో హెరిటేజ్ లాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ ప్రాంతానికి గుర్తింపు లభించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తాయని తెలిపారు. విద్యార్థులు ప్రాచీన వారసత్వ సంపద గురించి అవగాహన పెంపొందించుకుని, వాటిని కాపాడుకోవడం కోసం పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోరారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ జాతీయ భూ విజ్ఞాన వారసత్వ సంపదను సంరక్షించడానికి అనేక చట్టాలను రూపొందించు కుంటున్నామని కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా భావితరాలకు మన ప్రాచీన వారసత్వ సంపద గూర్చి తెలిపేందుకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా దేశ వ్యాప్తంగా 90 అతి ప్రాచీన ప్రాంతాలను ప్రాంతాలను గుర్తించిందని అందులో తెలంగాణ రాష్ట్రంలోని పాండవుల గుట్ట ఒకటని అన్నారు. విద్యార్థులు పాండవుల గుట్ట గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, రాబోవు రోజుల్లో సైంటిస్టులుగా ఎదిగి మన జిల్లాకు, రాష్ట్రానికి, తద్వారా దేశానికి సేవలు అందించాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే పాండవుల గుట్ట గొప్ప ప్రాముఖ్యత కలిగిన ప్రాంతమని 168.5 కోట్ల సంవత్సరాల క్రితం ఇసుక రేణువుల ద్వారా గుట్ట ఏర్పడిందని తెలిపారు. పాండవుల గుట్ట దేశంలోనే ఏకైక అధ్భుతమైన ప్రాంతం అని 150 మీటర్ల ఎత్తుతో 3 నుండి 7 కిలోమీటర్ల పొడవు ఉత్తర, దక్షణ దృవాల వైపు ఏర్పడిందన్నారు. చరిత్ర ఆధారాల ప్రకారం పాండవుల గుట్టలో రాష్ట్రకూటులు, పాండవులు వచ్చి నివాసం ఉన్నట్లు చరిత్ర చెబుతుందని అన్నారు. ఇక్కడ ఉన్న రాక్ పెయింటింగ్ అద్భుతంగా అందరినీ ఆకట్టుకుంటుందన్నారు. క్రీస్తు పూర్వం 10వేల సంవత్సరాల నుండి 5 వేల సంవత్సరాల వరకు ఉన్న ఆదిమానవుల కాలం నాటి ప్రాచీన చిత్రాలు రేపటి భావి తరాలకు చూపెట్టడం కోసం జియో హెరిటేజ్ అవగాహన సదస్సు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇసుక రేణువుల ద్వారా ఏర్పడిన ప్రాంతం ఇది జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ఈ ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వసంత, ఎంపీపీ పున్నం లక్ష్మీ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ నగర్ లోని నాళాలను పరిశీలించిన కూకట్పల్లి ఎమ్మెల్యే

**కూకట్పల్లి, నేటిధాత్రి:**
కూకట్పల్లి ఎమ్మెల్యే మాధ వరం కృష్ణా రావు మంగళవారం అల్లాపూర్,మూసాపేట్ డివిజన్లోని రామారావు నగర్,కబీర్నగర్,బబ్బు గూడా,రాజీవ్ గాంధీ నగర్ లోనినా ళాలను పరిశీలించారు..ప్రధానంగా ఈ నాణాల పునరుద్ధరణ పనులు త్వ రితగతిని పూర్తిచేసేలా గుత్తేదారులకు సూచనలు చేశారు... అయి తే పనులకు సంబంధించి పెండింగ్లో ఉన్న నిధులు విడుదలకు తన వం తు కృషి చేస్తానని అధికారులతో స మన్వయం చేసు కుంటూ ఈ నాళా లను అభివృద్ధి చే యాలని పనులు సత్వరమే పూర్తి చేయకపోతే రాబో యే వర్షాకాలంలో నాళాలు పొంగి ఇళ్ళు నీట మునిగే ప్రమాదం ఉంద ని.. అధికారులు కూడా గుత్తేదారుల తో సమ న్వయపరచుకుంటూ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు... ఏమై నా ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అంతేగాని ప్రజలకు ఇబ్బంది కలి గించొద్దని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ,స బియ గౌసుద్దిన్,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ ,మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్.డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్,ఐల య్య,అధికారులు పాల్గొన్నారు.



## ప్రయాణికుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా

- జోడు వాగుల నూతన బ్రిడ్జి,రోడ్డు కోసం సిపిఎం పాదయాత్ర




**భీమారం, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా భీమారం జోడు వాగుల నూతన బ్రిడ్జి,రోడ్డు సాధనకై మంగళవారం రోజు సిపిఎం పార్టీ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. వారికి మద్దతుగా ప్రజా సంఘాలు, స్థానికులు వారి సంఘీభావాన్ని తెలుపుతూ భీమారం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ భీమారం మండలంలోని జోడువాగుల వద్ద ఉన్న బ్రిడ్జి శిథిలావస్థలోకి చేరి ప్రమాదకరంగా మారిపోయిందని, మరో ప్రక్క రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడి ప్రయాణికులకు ప్రమాదాలు జరిగి గాయలపాలౌతున్నారని,అనేక మంది మరణించడం కూడా జరిగిందని, ఇంత ఘోరం కండ్ల ముందు కన్పిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, 8 సంవత్సరాలుగా మదుకాన్ కాంట్రాక్టు సంస్థ యాజమాన్యం జోడు వాగు నూతన రోడ్డు,బ్రిడ్జి నిర్మించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని,ఇందారాం ఎక్స్ రోడ్డు నుంచి సిరోంచ వరకు వేసిన రోడ్డు లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల రోడ్డు చెడిపోయిందని,మరో ప్రక్క ఏర్పాటు చేసిన వీది లైట్లు వెలగకపోవడం చూస్తుంటే రోడ్డు కాంట్రాక్టర్లు ఎంత శ్రద్ధతో పనిచేశారో తెలుస్తుందని, జిల్లా అధికారులు,ఎమ్మెల్యే జోక్యం చేసుకొని జొడువాగుల వద్ద నూతన బ్రిడ్జి నిర్మాణం చేసి,రోడ్డు వెయ్యాలని ప్రమాదాల్లో గాయపడ్డ మరియు మరణించిన వారి కుటుంబాలకు తప్పకుండా నష్టపరిహారం ఇవ్వాలని, నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టు సంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంకె రవి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, దాసరి రాజేశ్వరి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,బోడంకి చందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, సిపిఎం నాయకులు ఉమారాణి, సమ్మక్క,చంద్రన్న, నాగేష్, కావిరి రవి సిపిఎం కోటపల్లి మండల కార్యదర్శి, పాదయాత్రకు మద్దతుగా వచ్చిన సంఘాలు సిఐటియూ నాయకులు దుంపల రంజిత్, గోమాస ప్రకాష్, దూలం శ్రీనివాస్, దేవి సత్యం సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు, సిద్ధార్థ సమతా సైనిక్ దల్, ఐద్వా నాయకులు నిర్మల,నాగజ్యోతి యామిని,సరిత, ఎస్ఎఫ్ఐ శ్రీకాంత్, అభినవ్, అరవింద రెడ్డి, డివైఎఫ్ఐఅనిల్, కెవిపిఎస్ మోహన్, కుమార్, అశ్విని, మధు, గిరిజన సంఘం సమ్మక్క,బుదక్క,గావిడి సరిత,సుజాత, దుబ్బుల కొలుపు కళాకారుల సంఘం రమాదేవి,రాజేశ్వరి రైతు సంఘం రాజన్న,బొందయ్య, వెంకటస్వామి, మధు నక్క, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అనుగుణంగా వాహనాలు

- వడివడిగా తయారవుతున్న ప్రచార రథాలు
- పార్టీలకు అనుగుణంగా రథాలు సిద్ధం

**చెన్నై, నేటిధాత్రి:**
లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీ నాయకులంతా ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఈ నాయకుల కోసం వాణిజ్య నగర మైన కోయంబత్తూరులో సకల సదుపాయాలతో హైటెక్ ప్రచార వాహనాలు తయారవుతున్నాయి. ఏ పార్టీకి అనుగుణంగా వాహనాలను సిద్ధం చేసే పనిలో కంట్రాక్టర్లు బిజీగా ఉన్నారు. కోయంబత్తూరులోని ఓ ప్రైవేటు సంస్థ ప్రధాన పార్టీల నాయకుల కోసం ప్రచార వాహనాల తయారీ కాంట్రాక్టును పొంది వాటిని ముమ్మరంగా తయారు చేస్తోంది. ఆయా పార్టీల నేతల సూచనలు, సలహాల మేరకు వాహనాలు రూపుదిద్దుకుంటున్నాయి. ఈ సంస్థ గతంలో రాజీవ్‌గాంధీ, కరుణానిధి, జయలలిత, డీఎండీకే చీఫ్ విజయకాంత్, కేరళ సీఎం కరుణాకరన్ తదితర నాయకుల కోసం ప్రచార వాహనాలను రూపొందించింది. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల సమీపి స్తుండటంతో ఆ సంస్థ పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖుల కోసం ప్రచార వాహనాలను తయారు చేస్తోంది. ఐదు దశాబ్దాలకు పైగా ఈ సంస్థ ప్రచార వాహనాలను తయారు చేస్తోందని వారు

చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ నేతలు, ప్రముఖులకు తమ సంస్థ 95 శాతం దాకా ప్రచార వాహనాలను తయారు చేసిందన్నారు. రాష్ట్రంలోని నాయకులే కాకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన నాయకుల కోసం ప్రచార వాహ నాలు తయారు చేస్తున్నామని వివరించారు. రాజకీయ నాయకుల అవసరాలకు తగినట్టు ప్రచార వాహనాలు తయారు చేసి అందిస్తున్నా మని చెప్పారు. తమ ఇళ్లలో ఉన్నట్లు ప్రచార వాహనంలో సదుపాయాలు ఉండేటట్లు తయారు చేయమని కోరుతున్నారని చెప్పారు. అందుకు తగినట్టే సోఫా, టాయ్‌లెట్, ఎల్‌ఈడీ లైట్లు, ఏసి తదితర సదుపా యాలతో ప్రచార వాహనాలను డెలివరీ చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం నాయకులంతా కొత్త సాంకేతిక పద్ధతులతో కూడిన ప్రచార వాహనాలను ఇష్టపడు తున్నారని, ఆ ప్రకారం చుట్టూ తిరిగే కుర్చీ, మీట నొక్కగానే ప్రచార వాహనంపై తెరచుకునే విశాలమైన పైకప్పు, ప్రచారవాహనం లోపల నుంచి పైకి వెళ్లేలా వెడల్పు యిన మెట్లు, తమకు ఇరువైపులా సెక్యూరిటీ గార్డులు నిలిచేందుకు ఏర్పాట్లు, వాహనం చుట్టూ గుమికూడే ప్రజలను చూడగలిగేలా 360 డిగ్రీల కోణంలో తిరిగే సీసీ కెమెరాల సదుపాయంతో తయారు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దీంతో ఇలాంటి అధునాతన వాహనాల కోసం డిమాండ్ పెరిగింది. ప్రధానంగా అధికార డిఎంకె కూడా వాహనాలను సిద్ధం చేస్తోందని సమాచారం. బిజెపి కూడా పోటీలో ఉంది.

# ఆధార్ ఉచిత అప్‌డేట్ నమోదు




## గడువు మరో 3 నెలలు పొడిగింపు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు మార్చి 14తో ముగియనుండడంతో 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో మూడు నెలలు గడువు ఇస్తున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. తొలుత 2023 మార్చి15 వరకు ఉన్న గడువును డిసెంబరు 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఉడాయ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయ్యి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, కిసాన్ ఫొటో పాస్‌బుక్, పాస్‌పోర్ట్ వంటివి గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టీసీ, మార్క్‌షీట్, పాన్/ఇ-ప్యాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడతాయని తెలిపింది. విద్యుత్, నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను చిరునామా ధ్రువీకరణ పత్రంగా వినియోగించ్చుకోవచ్చని ఉడాయ్ పేర్కొంది.

ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపింది.

# బీజేపీ గొంతులో పచ్చివెలక్కాయ ?

**నేటిధాత్రి, డెస్క్ :**
ఎన్నికల బాండ్ల వ్యవహారంలో సుప్రీం ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలు రాజకీయ పార్టీల గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లు అయ్యింది. వివరాలు వెల్లడించాలని ఎస్‌బిఐని ఆదేశించిన నేపథ్యంలో ఇప్పుడు ఏం జరుగుతుందో అని దేశమంతా ఆసక్తిగా చూస్తోంది. రాజకీయ పార్టీలకు ఎన్నికల బాండ్ల రూపంలో గుప్తనిధులను సమకూర్చిపెట్టే విధానానికి ఏకైక వ్యవహర్తగా, కర్తగా ఉన్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సోమవారం సుప్రీంకోర్టుకు పెద్ద షాక్ ఇచ్చింది. ఎన్నికల బాండ్ల వివరాలను ఎన్నికల సంఘానికి అంద చేయాలని ఆదేశించింది. ఇది గుప్తంగా ఉంచాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీనికి గడువు ఇవ్వాల్సిన అవసరం కూడా లేదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఇది ఓరకంగా ప్రజాస్వామ్యంలో ఓ గట్టి నిర్ణయంగా చూడాలి. రాజకీయ పార్టీలు వివిధ వ్యాపారాఉల, వాణిజ్య వర్గాల నుంచి డబ్బులు పోగేసుకుని ఎన్నికల్లో కర్చు పెట్టి అధికారంలోకి రాగానే ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాయి. రాజ్యాంగవ్యతిరేకం అంటూ ఫిబ్రవరి 14న ఆ విధానాన్ని కొట్టివేసి, వాటి అమ్మకాలను నిలిపివేసిన సుప్రీం కోర్టు, గత నాలుగేళ్ళలో అమ్మినబాండ్లు, వాటిని కొన్నవారి సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేదీలోగా బ్యాంక్ అందించాలనీ, ఈసీ ఆ వివరాలను మార్చి 13లోగా బహిర్గతపరచాలనీ ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ తీర్పు వెలువడిన మూడు వారాలకు, గడువుకు కేవలం రెండు రోజుల ముందు, ఈ పక్రియ అత్యంత సంక్లిష్ట మైనదనీ జూన్ 30 వరకూ గడువు పెంచాలనీ సుప్రీంకోర్టుకు ఎస్‌బీఐ విన్నవించుకుంది. సార్వత్రిక ఎన్నికల్లోగా ఈ బాండ్ల సంగతి తేల్చి, గోప్యతను ఛేదించి, సమస్త వివరాలను ప్రజలకు అందించాలని సుప్రీంకోర్టు సంకల్పిస్తే, ఎస్‌బీఐ ఇప్పుడు ఆ సదాశయాన్ని వమ్ముచేయడానికి ప్రయత్నిస్తున్నది. కోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉన్నానని అంటూనే ఎన్నికలు ముగిసేవరకూ రహస్యాన్ని దాచాలనుకుంటోంది. ఈ క్రమంలో ఇక లాభం లేదనుకున్న సుప్రీం వెంటనే వివరాలు సమర్పించాలని, గోప్యతకు ఆస్కారం లేదని కఠినంగానే ఆదేశించింది. వివరాలు వెల్లడించడానికి గడువు ఇవ్వాల్సిన అవసరమేముందని సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. సుప్రీం తీర్పును వమ్ము చేయకండి, అడ్డదారులు తొక్కకండి అని విపక్షపార్టీ నేతలతో సహా న్యాయకోవిదులు, మేధావులు అప్పట్లోనే ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. మోదీ ప్రభుత్వం ఆర్డినెన్సుతో తీర్పును వమ్ముచేయ వచ్చునని కొందరు అనుమానించారు. ఇప్పుడు బ్యాంకును అడ్డుపెట్టుకొని మోదీ ప్రభుత్వం కొత్త కుట్రలకు తెరదీసిందన్న విమర్శలు బలంగా వినిపిం చాయి. ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమైనదని, ఏకపక్షంగా వుందని పేర్కొంటూ భారత అత్యున్నత న్యాయస్థానం ఆ పథకాన్ని రద్దు చేసింది. రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేసేందుకే బిజెపి ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని రూపొందించిన వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఈ తీర్పు మోడీ ప్రభుత్వానికి రుచించదు. తీర్పు అమలును దెబ్బ తీసేందుకు ఎస్‌బిఐ ద్వారా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్న విమర్శలు ఉన్నాయి. 2019 ఏప్రిల్ నుండి కొనుగోలు చేసిన ఎన్నికల బాండ్ల వివరాలన్నింటినీ తప్పనిసరిగా బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తాజా తీర్పు మేరకు ఈ నెల 15 కల్లా వెబ్‌సైట్లో పొందు





పర్చాల్సి ఉంటుంది. బాండ్లను కొనుగోలు చేసిన వివరాలు, కొనుగోలు చేసిన వ్యక్తి పేరు, బాండ్ల విలువ వంటి వివరాలను అందచేయాలని కోరింది. ఆ వివరాలన్నింటినీ మార్చి 12కల్లా ఎన్నికల కమిషన్‌కు వెల్లడించాలని కోరింది. అయితే ఈ ఎన్నికల బాండ్ల లావాదేవీలకు సంబంధించిన వివరాలను వెల్లడించడానికి మరికొంత సమయం కావాలంటూ ఎస్‌బిఐ మార్చి 4వ తేదీన సుప్రీంను ఆశ్రయించింది. జూన్ 30 వరకు గడువు కావాలని కోరింది. అంటే చెప్పిన పని పూర్తి చేయాలంటే ఎస్‌బిఐకి సుప్రీంకోర్టు ఇచ్చిన 21 రోజుల గడువుకు బదులుగా మరో 116 రోజులు కావాలని పేర్కొంది. అంటే లోక్‌సభ ఎన్నికలయ్యే వరకు ప్రజలు ఎన్నికల బాండ్ల వివరాలను తెలుసుకోకుండా చేయాలన్నదే దాని ఉద్దేశం. ఎస్‌బిఐ డిజిటలైజ్ చేయబడిన బ్రాంచిలో ఏ వ్యక్తి లేదా సంస్థ బాండ్‌ను కొనుగోలు చేసినా వెంటనే అది డిజిటల్‌గానే నమోదవుతుంది. బేరర్ బాండ్‌ను మరే ఇతర ఎస్‌బిఐ బ్రాంచీల్లోనైనా డిపాజిట్ చేయవచ్చు. దానికి కూడా డిజిటల్ రికార్డు వుంటుంది.

అందువల్ల, ఎస్‌బిఐ కేవలం కుంటి సాకులు, బూటకపు కారణాలు చెప్పిందన్న విషయం స్పష్టమవుతోంది. దీంతో సుప్రీం గడువుకు ముందే గట్టి హెచ్చరిక చేసింది. దీనిని బయట పెట్టాల్సిందేనని పేర్కొంది. వివరాలు వెల్లడించాల్సిందేనని అటు ఎస్‌బిఐ తో పాటు, ఇసికి కూడా ఆదేశాలు ఇచ్చింది. ఇది ఓ రకంగా పాలక బిజెపికి మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. ఇప్పటివరకు జారీ చేసిన, ఉపయోగించుకున్న ఎన్నికల బాండ్ల వివరాలు ప్రచురితం కాకుండా అడ్డుకోవడానికి మోడీ ప్రభుత్వానికి, పాలక బిజెపికి అనేక కారణాలు వున్నాయి. పైగా పరస్పరం ఇచ్చి పుచ్చుకునేందుకు వెసులుబాటు కల్పించేలా ఈ పథకాన్ని రూపొందిం చారంటూ కోర్టే స్వయంగా వ్యాఖ్యానించింది. బిజెపి అందుకున్న ఎన్నికల బాండ్ల వివరాలను ప్రచురించడం వల్ల బహిర్గతమయ్యే కోణం మరొకటి వుంటుంది. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో బిజెపికి దాదాపు రూ. 335 కోట్లు కార్పొరేట్ విరాళంగా ఇచ్చిన కంపెనీలు కనీసం 30 వున్నాయని ఓ అధ్యయనం వెల్లడించింది. ఒకసారి ఎన్నికల బాండ్ల వివరాలు బయటకు వస్తే, ముడుపులు తీసుకుని అవినీతికి పాల్పడినందుకు ప్రతిగా ఏమిచ్చారో నిర్ధారణ అవుతుంది. కేంద్ర దర్యాప్తు సంస్థల బలవంతపు చర్యలు, బ్లాక్‌మెయిలింగ్ ఎత్తుగడల ద్వారా నిధులు ఎలా వసూలు చేస్తున్నారో తెలిసి పోతుంది.

దేశాన్ని డిజిటల్ ఇండియాగా మార్చేసిన తరువాత కూడా ఈ కాస్తంత సమాచారానికే నెలలకొద్దీ సమయం అడుగుతుండడం అనుమానాలను రేకెత్తిస్తోంది. దశాబ్దాల క్రితమే బ్యాంకులు రాతకోతలు వదిలేసి, కంప్యూటర్ల వాడకం ఆరంభిస్తే, డిజిటల్ లావాదేవీల్లో అగ్రస్థానంలో ఉన్న ఓ అతిపెద్ద బ్యాంకు ఎన్నికల బాండ్ల లావాదేవీలకు మాత్రం కాగితాలనే వాడటం ఆశ్చర్యం. మొత్తంగా సుప్రీం ధర్మాసనం తాజా ఆదేవాలతో ఇక వివరాలు వెల్లడించక తప్పదు. తెలుసుకునే హక్కు కూడా దేశప్రజలకు ఉంది.

# ఉద్యోగ ప్రకటనతో కోచింగ్ సెంటర్లకు డిమాండ్

- అప్పుడే ఉద్యోగాల కోసం యువత కుస్తీ
- ఖాళీల ఆధారంగా యువత ప్రయత్నాలు

**హైదరాబాద్, నేటిధాత్రి:**
రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టడంతో మళ్లీ కోచింగ్ సెంటర్ల వద్ద హడావిడి మొదలయ్యింది. డిఎస్సీతో పాటు, గ్రూప్ పరీక్షలకు షెడ్యూల్ విడుదల కావడంతో వీరిలో చాలా మందికి ఉపాధి దక్కే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్‌లు వేయాలని నిరుద్యోగ యువతి, యువకులు కోరుతున్న వేళ కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించింది. అలాగే గ్రూప్ పరీక్షలు చేపట్టింది. ఈ నేపథ్యంలో నిరుద్యోగ యువత సర్కారు కొలువుల కోసం ఇప్పటి నుంచే కుస్తీ పడుతున్నారు. గ్రంథాలయాలు నిరుద్యోగ యువతతో నిండిపోతున్నాయి. మరికొందరు కోచింగ్ సెంటర్ల బాట పడుతున్నారు. ఉపాధి కోసం వేల మంది యువత ఎదురు చూస్తోంది. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వపరంగా ఎలాంటి ఉద్యోగుల భర్తీ నోటిఫికేషన్ వెలువడక పోవడంతో ఉపాధి కోసం జిల్లాల్లో వేల మంది యువతి, యువకులు ఎదురుచూస్తున్నారు. బీఈడీ, డీఎడ్ చేసిన అభ్యర్థులకు యేటా రెండు సార్లు టెట్ నిర్వహించాలి. కానీ కొన్నేళ్లుగా అది జరగడం లేదు. దీంతో ఉపాధ్యాయ వృత్తి కోర్సు చేసిన అభ్యర్థులు చాలా మంది ప్రైవేట్ పాఠశాలలో చదువులు చెప్పే

అవకాశాన్ని కోల్పోయారు. పలు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ప్రకటన చేయడంతో జిల్లాలో నిరుద్యోగులు అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. జిల్లాలో శాఖల వారీగా ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్న పోస్టులను సైతం ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో జిల్లాలోని నిరుద్యోగ యువతలో ఆశలు చిగురి స్తున్నాయి. ఇవేకాకుండా మరికొన్ని శాఖల్లోనూ వందల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయా శాఖల



అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా విద్యా, వైద్యశాఖలతో పాటు పోలీసుశాఖలో ఎక్కువగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఉద్యోగాల నియామకంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయో పరిమితిని కూడా పెంచుతూ ప్రకటించడంతో నిరుద్యోగుల్లో మరింత ఆశలను రేకెత్తిస్తోంది. ఇవే కాకుండా మరికొన్ని పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా విద్యాశాఖలో ఎక్కువగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారుల నివేదికలో తేలింది. మరో 21 ప్రభుత్వ శాఖల్లో వెయ్యికి పైగా ఉద్యోగ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు పేర్కొంటున్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి గడ్డు కాలం

- ఒక్కొక్కరే పార్టీ వీడుతున్న వైనం
- బెడిసికొడుతున్న అధిష్టానం బుజ్జగింపులు
- ఎంపీ ఎన్నికలకు ముందే భారీ ఎదురుదెబ్బలు

**వరంగల్, నేటిధాత్రి:**
మేమెవ్వరినీ కాంగ్రెస్‌లో చేర్చుకోం అని బయటకు చెబుతున్నా.. లోపాయకారిగా జరగాల్సిన పనులు జరుగుతున్నాయి. వరంగల్ కార్పోరేషన్ మెల్లగా కదులుతోంది. ఇప్పటికే మేయర్ గుండుసుధారాణి కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నట్లు సమాచారం. కార్పోరేటర్లు కూడా అదేదారిలో ఉన్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ నేతలు కూడా మెల్లగా అధికార కాంగ్రెస్‌లోకి క్యూకట్టేస్తున్నారు. అధికారంలో ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్న నేతలు మెల్లగా జంప్ చేసేందుకు సిద్దంగా ఉన్నారు. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కారు పార్టీ ఖాళీ అవుతోంది. జిల్లాలో కీలక నేతలంతా ఒక్కొక్కరుగా గులాబీ గూటిన వదిలేస్తున్నారు. ఇప్పటికే గ్రేటర్ వరంగల్ పరిధిలోని కార్పొరేటర్లు చాలామంది కాంగ్రెస్‌లో చేరారు. మేయర్ కూడా అదేదారిలో ఉన్నారు. ఇదిలా ఉంటే ఇన్నిరోజులు పార్టీలో తగిన గుర్తింపు లేదంటూ.. సీనియర్ నాయకులు కూడా కారు దిగిపోతున్నారు. కీలక నేతలు పార్టీ వీడటంతో గ్రామ స్థాయిలో కూడా వారి అనుచరులు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. గత ఎన్నికల్లో కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు మాత్రమే గెలుపొవదారు. ఎవరైనా ఇతర పార్టీల్లోకి వెళ్తున్నట్టు సమాచారం అందగానే వెంటనే నియోజకవర్గాల్లోని కొందరు లీడర్లు హైకమాండ్ ఆదేశాలతో రంగంలోకి దింపి, బుజ్జగించే పనిలో పెడుతున్నారు. పార్టీని వీడొద్దంటూ ఏదోరకంగా నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 స్థానాల్లో 10 సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. బీఆర్ఎస్ కేవలం రెండు స్థానాలకు పరిమితమైంది. అధికారం కోల్పోవడంతో ఆ పార్టీలో తమకు గుర్తింపు లేదని భావిస్తున నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు క్యూ కడుతున్నారు. తొలుత మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆ తరువాత వెంటనే

కాంగ్రెస్ లో చేరేందుకు ప్రయత్నాలు చేశారు. అలాగే వరంగల్ మేయర్ గుండు సుధారాణి కూడా హస్తం పార్టీలో చేరేందుకు సిద్ధమైనా అనివార్య





కారణాల ఇంతవరకు వారిద్దరూ పార్టీలో చేరలేదు. ఇదిలాఉంటే తాజాగా ఉమ్మడి వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్? రావు, ఆయన సతీమణి ఐనవోలు ఎంపీపీ మధుమతితో కలిసి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరితో పాటు గ్రేటర్ వరంగల్‌కు చెందిన కొంతమంది కార్పొరేటర్లు, ఉమ్మడి జిల్లాలోని మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కొందరు ఎంపీపీలు, జడ్పీటీసీలు ఇప్పటికే కాంగ్రెస్ లో చేరగా.. మరికొంతమంది అదేబాటలో ఉన్నారు. బీఆర్?ఎస్ నుంచి వరంగల్ ఎంపీ టికెట్ ఆశించిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్.. ఆ పార్టీపై క్షేత్రస్థాయిలో వ్యతిరేకత ఎక్కువగా ఉండటంతో బీజేపీ నుంచి టికెట్ ప్రయత్నాలు చేశారు. రెండ్రోజుల కిందట మాజీ ఎంపీ సీతారాం నాయక్ కూడా బీజేపీలో చేరారు. ఇక యువ నాయకుడు, దివంగత మాజీ మంత్రి దాస్యం ప్రణయ్ భాస్కర్ తనయుడు, 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్.. తన బాబాయ్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ తీరుపై అసంతృప్తితో పార్టీని వీడారు. బీజేపీలో చేరి పార్టీ నేతలకు షాక్ ఇచ్చారు. నియోజకవర్గానికి చెందిన యువ నేత కావడం, అందులోనూ దాస్యం ఫ్యామిలీకి చెందిన వ్యక్తి కావడంతో అభినవ్ బీజేపీలో చేరడం హాట్ టాపిక్‌గా మారింది. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిలోనూ క్యాడర్ చేజారుతుండటంతో బిఆర్ఎస్ హైకమాండ్ బుజ్జగింపులు చేస్తోంది. కీలక నేతలెవరైనా పార్టీ మారేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టిన విషయం తెలియగానే నియోజకవర్గం లోని ముఖ్య నేతలను బుజ్జగింపులకు పంపుతున్నారు. తాజాగా వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ ప్రధాని మోదీ సమక్షంలో బీజేపీలో చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోగా.. వెంటనే స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను రంగంలోకి దించారు. అరూరిని పార్టీ మారకుండా బుజ్జగించే ప్రయత్నం చేశారు. దీంతో తాత్కాలికంగా ఇది వాయిదా పడింది. దీంతోనే తాను పార్టీ మారడం లేదంటూ అరూరి వీడియో రిలీజ్ చేసారు.

# రంజాన్ మాసం ప్రారంభం

## కఠిన ఉపవాస దీక్షలకు విశేషం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
నెలవంక దర్శనంతో రంజాన్ మాసం ప్రారంభమైంది. మంగళవారం నుండి నెలరోజులపాటు ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తారు. అత్యంత కఠినమైన దీక్షలతో ఉపవాసం చేయడం ఈ మాసం విశేషంగా చెప్పుకోవాలి. ఉపవాస దీక్షలో ఉన్నవారు ఎలాంటి ఆహారం తీసుకోరు. వేకువజాము నుంచి సాయంత్రి వరకు పచ్చిగంగ కూడా ముట్టరు. తరవాత ఉపవాసం విడుస్తారు.ఇలా నెలరోజులపాటు ఉపవాసదీక్ష చేయడం ముస్లిల పవిత్ర కర్తవ్యంగా భావిస్తారు. పవిత్రత అన్నది ప్రతి మతంలోనూ ఉంటుంది. ఆచార వ్యవహారాలు కూడా ఓ క్రమపద్ధతిలో మనిషిని నిలబెడుతాయి. ఇందుకు ముస్లింల ఉపావాసలు సాగించే రంజాన్ ప్రత్యక్ష ఉదాహరణ. ఓ నియమబద్ధమైన జీవితానికి ఇది తార్కారణంగా నిలుస్తుంది. ఈ నెలరోజుల కఠిన ఉపవాసంలో అనుసరించిన సన్మార్గాన్ని యేడాదంతా కొనసాగించాలని మహ్మద్ ప్రవక్త ఆదేశం. అల్లాహ్‌తో మన సంబంధాలు మరింత దృఢం చేసుకొనే అవకాశాన్ని రంజాన్ అందించింది. అల్లాహ్‌ను మన్నింపు కోరుకోవడానికీ, మనం ఎలాంటి స్థితిలో ఉన్నామో విశ్లేషించుకోవడానికీ, మన జీవిత లక్ష్యం, మన జీవిత గమ్యం గురించి ఆలోచించడానికీ, దైవాదేశాల ప్రకారం మన జీవితాల్ని చక్కదిద్దుకోవడానికీ అవసరమైన అవకాశాన్ని రంజాన్ మాసం కల్పించింది. ఆ అవకాశాన్ని మనం ఎంతవరకూ ఉపయోగించుకున్నామన్నది ఆలోచించుకోవడానికి ఈ నెల రోజులు ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భగవంతుడి ఆదేశాలను పాటిస్తారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజులు ప్రతి ఒక్కరూ దీనిని పవిత్ర కార్యంగా అల్లాహ్ కోసం నియమ నిబంధనలతో పాటించడం బహుశా అరుదైన విశేషమైన ప్రక్రియగా చూడాలి. ఇందులో ఆరోగ్య సూత్రాలూ ఇమిడి ఉన్నాయి. భగవంతుడిపై ప్రేమా ఉంది. కఠిన ఆచారమూ ఉంది. రోజా మనలో ఉన్న మాలిన్యాన్ని కడిగేయడానికి ప్రయత్నిస్తుంది. చెడుకు దూరం చేసి.. సత్ప్రవర్తనవైపు నడిపిస్తుంది. ఖురాన్‌లో రోజా అంటే ఉపవాసం ప్రాధాన్యాన్ని అల్లాహ్ వెల్లడించారు. దీని ప్రకారం ప్రతి ముస్లిం తప్పక ఉపవాసం పాటించాల్సిందే. పేద వారి ఆకలి ఎలా ఉంటుందో తెలియజేయడమే దీని పరమార్థం. ఉపవాస

నియమాలు ఎలా ఉంటాయంటే.. వేకువజామున 4 గంటల లోపు (సహర్) భోజనాది కార్యక్రమాలు పూర్తిచేయాలి. మళ్లీ సాయంత్రం 6.30 వరకు (ఇఫ్తార్) వరకు ఎటువంటి ఆహారం, నీరు తీసుకోకూడదు. లాలాజలం కూడా మింగకూడదు. రోజూ సుమారు 14 గంటల వరకు ఈ ఉపవాస దీక్ష ఉంటుంది. సహర్ తో మొదలై ఇఫ్తార్‌తో రోజా ముగుస్తుంది. రోజాలకు సహర్, ఇఫ్తార్‌లు ప్రాణప్రదం. ముస్లింలు ఉపవాసం పాటించడానికి ముందు తెల్లవారుజామున భుజించడాన్ని సహర్ అంటారు. ఫజర్ నమాజ్‌కు ముందే లేచి తినడం వల్ల రోజంతా ఉత్సాహంగా గడపవచ్చు. దైవారాధనలు, ఖురాన్ పారాయణం చురుగ్గా చేసుకో వచ్చు. ఇదే సహర్‌లో ఉన్న శుభం. అల్లాహ్ అనుమతించిన వేళలో ఆహారం తీసుకోవడం ద్వారా.. ఉపవాసం పాటించాలన్న దైవాజ్ఞను నిర్వర్తించగలిగే శక్తి వస్తుంది. సాధారణంగా అంత తెల్లవారుజామున ఆహారం తీసుకోవాలని అనిపించదు. కానీ, సహర్ భుజించకపోతే నిస్సత్తువ ఆవహిస్తుంది. దైవారాధనలో ఏకాగ్రత సడలుతుంది. ఉపవాసం అంటే శరీరాన్ని కృశింపజేసుకోవడం కాదు. దైవంపై మనసు నిలపడం అని గ్రహించాలి. అందుకే సహర్ భుజించి సాయంత్రం వరకు దైవారాధనలో కాలం గడపాలి. బాలింతలకు, ప్రయాణంలో ఉన్నవారికి, రోగగ్రస్థులకు ఈ ఉపవాసం నుంచి మినహాయింపు ఉంటుంది. అయితే బాలింతలు, ప్రయాణంలో ఉన్నవారు ఆ తర్వాత వీటిని ఆచరించాల్సి ఉంటుంది. ఉపవాసం ఉన్న వ్యక్తి చెడుతలంపులకు దూరంగా ఉండాలి. అబద్ధాలు చెప్పకూడదు. ఘర్షణలకు దిగకూడదు. ఎవరైనా ఘర్షణకు దిగినా.. నేను ఉపవాసంలో ఉన్నానంటూ చెప్పుకుని తప్పుకోవాలి.

# రెండు బొగ్గు గనులు కూలి 12 మంది మృతి

**బీజింగ్, నేటిధాత్రి:**



చైనాలో రెండు చోట్ల బొగ్గు గనులు కూలాయి. ఈ ఘటనల్లో 12 మంది మరణించారు. మైనింగ్ సేఫ్టీ గురించి ఇటీవలే చైనా సర్కారు కొత్త చట్టాలను తయారు చేసింది. అయినా కానీ గనుల కూలిన ఘటన చోటుచేసుకోవడం విషాదకరం. జోంగ్‌యాంగ్ కౌంటీ లో ఉన్న అండర్‌గ్రౌండ్ కోల్ బంకర్ సోమవారం రాత్రి కూలింది. ఈ ఘటనలో అయిదుగురు మృతిచెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. జాంగ్జి ప్రావిన్సులో ఉన్న మైనింగ్ కంపెనీకి ఇటీవల సర్కారు వార్నింగ్ ఇచ్చింది. ప్రమాదాలు తగ్గాలంటే బొగ్గు అధిక ఉత్పత్తిని ఆపేయాలని అధికారులు తెలిపారు. గత ఏడాది చైనా బొగ్గు గనుల్లో అత్యధిక స్థాయిలో మరణాలు సంభవించాయి. హుయే ఎనర్జీ బొగ్గు గనిలో జరిగిన గ్యాస్ పేలుడు వల్ల ఏడుగురు మృతిచెందారు. ఆ ఘటనలో ఇద్దరు మిస్సింగ్‌లో ఉన్నారు.

# సీఏఏ అమలుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్

**డేస్క్, నేటిధాత్రి:**



వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలుకు మోదీ ప్రభుత్వం సోమవారం నోటిఫికేషన్ జారీచేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రం సీఏఏ నోటిఫికేషన్ జారీ చేయడంపై విపక్షాలు భగ్గుమంటున్నాయి. ప్రతిపక్ష కాంగ్రెస్ సహా తృణమూల్, సీపీఐ, ఆప్, సమాజ్‌వాదీ, డీఎంకే తదితర పార్టీలు ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఈ చట్టం అమలుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలైంది. ఈ వివాదాస్పద చట్టాన్ని అమలు చేయకుండా స్టే విధించాలని కోరుతూ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. సీఏఏ వల్ల నిర్దిష్ట మతాలకు మాత్రమే పౌరసత్వం దక్కుతుందని, ఈ చట్టం ప్రాథమికంగా రాజ్యాంగ విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. నాలుగేండ్ల కిందట ఆమోదం పొందిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను తాజాగా అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన వారు భారత పౌరసత్వం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, దీని కోసం వెబ్ పోర్టల్‌ను కూడా సిద్ధం చేసినట్టు హోంమంత్రిత్వ శాఖకు చెందిన ప్రతినిధి ఒకరు తెలిపారు. విపక్షాల తీవ్ర నిరసనల మధ్య 2019 డిసెంబర్ 11న సీఏఏ బిల్లు-2019 పార్లమెంటు ఆమోదం పొందిన విషయం తెలిసిందే.

# గడువు పొడిగింపు

## మరో 3 నెలలు ఉచితంగా ఆధార్ అప్‌డేట్ చేసుకోవచ్చు

**దిల్లీ, నేటిధాత్రి:**

కేంద్ర ప్రభుత్వ ఆధ్వ ర్యంలోని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఆన్‌లైన్‌లో ఉచితంగా ఆధార్ వివరాలు అప్‌డేట్ చేసకునేందుకు కల్పిం చిన గడువును మరోసారి పొడిగించింది. ప్రస్తుత గడువు మార్చి 14తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో మూడు నెలలు గడువు ఇస్తున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. ఇప్పటికే రెండుసార్లు గడువును పెంచిన విషయం తెలిసిందే. తొలుత 2023 మార్చి15గా ఉన్న గడువును డిసెంబర్ 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఉడాయ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయ్యి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, కిసాన్ ఫొటో పాస్‌బుక్, పాస్‌పోర్ట్ వంటివి గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టీసీ, మార్క్ షీట్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడతాయని తెలిపింది. విద్యుత్, నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను (మూడు నెలలకు మించని) చిరునామా ధ్రువీకరణ పత్రంగా వినియోగించ్చుకోవచ్చని ఉడాయ్ పేర్కొంది. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపింది.

**ఆధార్ అప్‌డేట్ ఎందుకు?**

ఆధార్ ప్రారంభించిన తొలినాళ్లలో తీసుకున్న వారి కార్డుల వినియోగంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా ఫొటోలు, చిరునామాల మార్పు, తప్పొప్పులతో తిరస్కరణకు గురవుతున్నాయి. దీంతో, వారు అనేక ఇక్కట్లకు గురికావాల్సి వస్తున్నది. దీనిపై విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థకు కూడా పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఆధార్ కార్డుల సవరణతో పాటు అప్‌డేట్ చేసుకునే అవకాశం కల్పించింది. 2014 కంటే ముందు ఆధార్ పొందిన వారు తమ వివరాలను అప్డేట్ చేసుకోవాలని సూచిస్తూ, ఉత్తర్వులు విడుదల చేసింది. కార్డు నవీకరణ చేసుకునేందుకు జూన్14 వరకు గడువు కూడా విధించింది. చిన్నారులకు కార్డు తీసుకుని ఐదేండ్లు దాటితే వేలిముద్రలు, ఫొటోలను కూడా అప్డేట్ చేసుకునే అవకాశం కల్పించింది. పదేళ్ల కింద ఆధార్ కార్డు పొందిన వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశిష్ట గుర్తింపు ఉపాధికార సంస్థ(యూఐడీఏఐ) సూచిస్తున్నది. ప్రధానంగా 2010 - 18 వరకు ఆధార్ నమోదు చేసుకున్న కార్డుదారులు అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. వివాహానికి ముందు తండ్రి పేరిట ఉన్న మహిళల కార్డులు వివాహానంతరం భర్త పేరు మార్చుకునేందుకు గతంలో వీలు లేకుండే, దీనికి ఆయా స్థానాల్లో కేరాఫ్‌గా మాత్రమే కొనసాగిస్తున్నారు. అయితే, ప్రస్తుతం వాటిని కూడా మార్చుకునేందుకు అవకాశం కల్పించారు. డబ్బు ఏళ్లు దాటిన వారికి నవీకరణలో మినహాయింపునిచ్చారు. తప్పొప్పులు సవరించుకునే వారు తమ పదో తరగతి, పాన్, ఓటర్ కార్డు, పాస్ పోర్టుల్లో ఏదో ఒకటి జతపర్చాల్సి ఉంటుంది. అందులో చిన్నారులకు వారి తల్లిదండ్రుల చేతి ముద్రలతో ఆధార్ కార్డు జారీ చేశారు. ఎలాంటి రుసుం చెల్లించకుండా ఆన్‌లైన్‌లో స్వతహాగా కూడా అప్డేట్ చేసుకునే అవకాశాన్ని యూఐడీఏఐ కల్పించింది. మై ఆధార్ పోర్టల్, ఎం-ఆధార్ యాప్ ద్వారా పోర్టల్ ఓపెన్ చేసి ఫోన్ నంబర్ నమోదు చేశాక వచ్చే ఓటీపీతో లాగిన్ అవ్వాలి. ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను నిక్షిప్తం చేసేందుకు డాక్యుమెంట్ అప్డేట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అందులో పేరు, ఇతర వివరాలను రుజువు చేస్తూ తగిన ధ్రువపత్రాలు అప్లోడ్ చేయాలి. అనంతరం చిరునామా నిరూపించే పత్రాన్ని అప్‌లోడ్ చేసి సమర్పించాలి. వెంటనే ఆధార్ అప్డేట్ పూర్తయినట్లు ఫోన్ నంబర్‌కు మేసేజ్ వస్తుంది. **చార్జీలు ఇలా..** ఆధార్ సెంటర్లలో కార్డుల నవీకరణ కోసం ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో మీ సేవ కేంద్రాల్లో రుసుం వసూలుపై స్పష్టమైన నిబంధనలు విధించారు. బయోమెట్రిక్ అప్‌డేట్ కోసం 100, డెమోగ్రాఫిక్ అప్‌డేట్‌కు 50, ఆధార్ డౌన్ లోడ్, కలర్ ప్రింట్‌కు 30 చెల్లించాలి. అందులో సెంటర్ల నిర్వాహకులు తిరకాసు పెట్టినా, అదనంగా డబ్బులు వసూలు చేసినా, సంబంధిత ఆధార్ సెంటర్ కోడ్ నెంబర్‌తో టోల్ ఫ్రీ 1947 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

# ఢిల్లీలో అర్ధరాత్రి ఎన్‌కౌంటర్

## ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**



దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం అర్ధరాత్రి దాటాక జరిగిన ఎన్‌కౌంటర్ కలకలం సృష్టించింది. ఈ ఘటనలో ముగ్గురు గ్యాంగ్‌స్టర్లను పోలీసులు అరెస్టు చేశారు. ఎదురుకాల్పుల్లో గాయపడ్డ గ్యాంగ్‌స్టర్లకు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈశాన్య ఢిల్లీలోని అంబేద్కర్ కాలేజీ సమీపంలో అర్ధరాత్రి 1:30 గంటలకు ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు పోలీసులకు సైతం స్వల్ప గాయాలయ్యాయి. హాశిమ్ ముఠాకు చెందిన ముగ్గురు సభ్యులు మార్చి 9న అర్బాజ్ అనే వ్యక్తిని కాల్చిచంపారు. ఈ గ్యాంగ్‌స్టర్ల కదలికలపై పోలీసులకు సోమవారం సమాచారం అందింది. దీంతో వారిని పట్టుకునేందుకు వెళ్లగా, గ్యాంగ్‌స్టర్లు కాల్పులకు తెగబడ్డారు. దీంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు ప్రారంభించారు. ఈ క్రమంలో దుండగుల కాళ్లకు గాయాలయ్యాయి. వెంటనే వారిని పట్టుకొని ఆస్పత్రికి తరలించారు. హత్య, హత్యాయత్నం కింద కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# నేను మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైతే

## ▶▶ క్యాపిటల్ హిల్ బందీలను విడిపిస్తా



**డేస్క్, నేటిధాత్రి:**

మరోసారి అమెరికా అధ్యక్ష పీఠాన్ని అధిరోహించాలని ఉవ్విళ్లూరుతున్న మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2021లో వాషింగ్టన్ క్యాపిటల్ హిల్ భవనంపై దాడి ఘటనలో అరెస్టై జైల్లో ఉన్న వారిని బందీలుగా అభివర్ణించారు. ఈ మేరకు తాను ఈ సారి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచి అధికారం చేపడితే ఆ బందీలను విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైతే తాను తీసుకునే మొదటి చర్యల్లో అదీ ఒకటని వెల్లడించారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 'నేను మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైతే.. జనవరి 6న క్యాపిటల్ హిల్‌పై జరిగిన దాడిలో అన్యాయంగా జైల్లో ఉంచిన బందీలను విడిపిస్తా. మెక్సికో సరిహద్దును మూసేసి అక్రమ వలసదారులకు అడ్డుకట్ట వేస్తా (%ఖూ-వీవఇఅఏశీ ఎశీతీఎవతీ%). మీ తదుపరి అధ్యక్షుడిగా నేను తీసుకునే తొలి నిర్ణయాలు' అని ట్రంప్ వాగ్దానం చేశారు.

# అకస్మాత్తుగా ఎత్తు కోల్పోయిన విమానం

## ▶▶ 50 మంది ప్రయాణికులకు గాయాలు




**సిడ్నీ, నేటిధాత్రి:**

ఆకాశంలో ఎగురుతున్న విమానం అకస్మాత్తుగా ఎత్తు కోల్పోయింది. విమానంలోని ప్రయాణికులు చెల్లాచెదురుగా పడ్డారు. సుమారు 50 మంది గాయపడ్డారు. పరిస్థితి సీరియస్‌గా ఉన్న పది మందిని అనంతరం హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. సోమవారం చిలీ దేశానికి చెందిన ఎయిర్‌లైన్ సంస్థ లాటమ్ విమానం ఆస్ట్రేలియాలోని సిడ్నీ నుంచి న్యూజిల్యాండ్‌లోని ఆక్లాండ్‌కు బయలుదేరింది. గాలిలో ఎగురుతున్న విమానం ఉన్నట్టుండి ఎత్తు కోల్పోయింది. దీంతో భారీగా కుదుపులకు గురైంది. విమానంలోని ప్రయాణికులు, సిబ్బంది తమ సీట్ల నుంచి ఎగిరిపడ్డారు. కొందరు విమానం రూఫ్‌కు గుద్దుకున్నారు. ఈ సంఘటనలో సుమారు 50 మంది ప్రయాణికులు గాయపడ్డారు. కాగా, ఆ విమానం సోమవారం సాయంత్రం ఆక్లాండ్ ఎయిర్‌పోర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. తీవ్రంగా గాయపడి పరిస్థితి సీరియస్‌గా ఉన్న ఏడుగురు ప్రయాణికులు, ముగ్గురు సిబ్బందిని వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. విమానం ఫ్లోర్‌లో రక్తం మరకలు కనిపించాయని, తాము చాలా భయాందోళన చెందామని కొందరు ప్రయాణికులు తెలిపారు. మరోవైపు సాంకేతిక సమస్య వల్ల విమానం ఎత్తు కోల్పోయి భారీ కుదుపులకు గురైందని లాటమ్ ఎయిర్‌లైన్స్ పేర్కొంది.

# సారీ! అది ఎడిటెడ్ ఫొటో



**లండన్, నేటిధాత్రి:**

మదర్స్ డేను పురస్కరించుకుని వేల్స్ యువరాణి కేట్ మిడిల్టన్ షేర్ చేసిన ఓ ఫొటో గందరగోళానికి కారణమైంది. అసలు వాస్తవాన్ని చెబుతూ క్షమాపణలు కోరారు కేట్. ఎక్స్ ఖాతా ద్వారా ఆమె స్పందించారు. తాను కూడా అందరు ఫొటోగ్రాఫర్ల వలే ఎడిటింగ్‌లో ప్రయోగాలు చేస్తున్నానని, తాము షేర్ చేసిన ఫొటో కూడా ఎడిటెడ్ అని, అందుకు క్షమాపణలు కోరుతున్నానని పేర్కొన్నారు. కేట్‌కు శస్త్ర చికిత్స జరిగిందని ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో తెలియచేసింది. అప్పటి నుంచి కేట్ బయట ఎవరికీ కనిపించలేదు. దీంతో ఎన్నో వదంతులు వ్యాపించాయి. ఈ నేపథ్యంలోనే కెన్సింగ్టన్ ప్యాలెస్ ఆదివారం ఓ ఫొటో విడుదల చేసింది.

# పాకిస్థానీ శరణార్థులకు ముందే వచ్చిన హోలీ పండుగ



**డేస్క్, నేటిధాత్రి:** పౌరసత్వ సవరణ చట్టం అమల్లోకి రావడంతో పొరుగు దేశాల నుంచి భారత్‌కు వచ్చిన శరణార్థులు సంబురాలు చేసుకుంటున్నారు. కొన్ని చోట్ల పటాకులు కాలుస్తూ, నృత్యాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని చోట్ల రంగులు చల్లుకుంటూ, స్వీట్లు పంచుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని మంజూ కా తిల్లా ఏరియాలో కూడా పాకిస్థానీ శరణార్థులు సంబురాలు చేసుకున్నారు. మహిళలు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోలీ పండుగ ముందే వచ్చిందా..! అన్నట్టుగా వేడుక జరుపుకున్నారు. ఈ సంబురాలకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

# ఆయుధ దిగుమతుల్లో భారత్ టాప్



**లండన్, నేటిధాత్రి:**

ప్రపంచంలో అత్యధికంగా ఆయుధాల్ని దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ మొదటిస్థానంలో నిలిచింది. స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిప్రి) తాజా నివేదికలో ఈ విషయం వెల్లడైంది. 2014-18తో పోల్చితే 2019-23 మధ్య కాలంలో భారత ఆయుధ దిగుమతులు 4.7 శాతం పెరిగాయని, మొత్తం ఆయుధ దిగుమతుల్లో 36 శాతం రష్యా నుంచి ఉన్నాయని నివేదిక తెలిపింది.

# దక్షిణ అమెరికాలో 1200 ఏళ్ల నాటి పురాతన సమాధి

**డేస్క్, నేటిధాత్రి:**



దక్షిణ అమెరికాలోని పనామా సిటీలో పురాతన నాగరికతకు చెందిన ఆనవాళు బయటపడ్డాయి. సుమారు 12 శతాబ్దాల నాటి సమాధిని తవ్వుతుండగా భారీ ఎత్తున బంగారం, విలువైన వస్తువులు బయటపడ్డాయి. దాంతో శాస్త్రవేత్తలే షాక్‌కి గురయ్యారు. పనామా సిటీకి సుమారు 110 మైళ్ల దూరంలోగల ఎల్‌కానో ఆర్కియాలాజికల్ పార్క్ వద్ద తవ్వకాలు జరుపుతుండగా ఈ నిధి వెలుగులోకి వచ్చింది. తాజాగా బయట పడ్డ ఈ భారీ సమాధిలో పెద్దఎత్తున బంగారు నిధితోపాటు చాలా మృతదేహాల అవశేషాలు కూడా ఉన్నాయి. ఇది అమెరికాలోకి యూరోపియన్‌ల రాకకు ముందు జీవించిన స్థానిక తెగల జీవితాలను గురించి తెలియజేస్తోంది. ఈ సమాధి ఒక ముఖ్యమైన చారిత్రక సాంస్కృతిని ఆవిష్కరిస్తుందని చెప్పొచ్చు. ఆ సమాధిలో బంగారు శాలువా, బెల్టులు, ఆభరణాలు, తిమిగలం పళ్లతో చేసిన చెవి పోగులు, విలువైన వస్తువులు ఉన్నాయని పురావస్తు శాఖ డైరెక్టర్ డాక్టర్ జూలియా మాయో వెల్లడించారు. సమాధిలో సుమారు 32 మృతదేహాల అవశేషాలను గుర్తించినట్లు మాయో తెలిపారు. ఆ సమాధి కోకల్ సంస్కృతికి చెందిన ఉన్నత వర్గం ప్రభువుదిగా పురావస్తు శాఖ పరిశోధకులు భావిస్తున్నారు. నాటి ఆచారం ప్రకారం.. ఉన్నత వర్గం ప్రభువు మరణిస్తే ఇలా ఈ 32 మందిని బలిచ్చి, విలువైన వస్తువులు, ఆభరణాలు పాతిపెట్టి ఉంటారని వారు అనుమానిస్తున్నారు. అయితే ఆ వ్యక్తుల సంఖ్య కచ్చితంగా ఎంత అనే దానిపై దర్యాప్తు చేస్తున్నామని మాయో చెప్పారు.

# తాబేలు మాంసం తిని 9 మంది దుర్మరణం 78 మందికి అస్వస్థత

**డేస్క్, నేటిధాత్రి:**



తాబేళ్లను చాలా మంది ఐశ్వర్యానికి ప్రతీకగా భావిస్తారు. ఇంట్లో ఒక తాబేలును పెంచితే సిరి సంపదలు కలిసొస్తాయని నమ్ముతారు. వాళ్లు అంత పవిత్రంగా చూసే తాబేళ్లను కొంత మంది మాత్రం ఆహారంగా తీసుకుంటుంటారు. అయితే ఇటీవల తాబేలు మాంసం తిని 9 మంది దుర్మరణం పాలైన విషాద ఘటన ఆఫ్రికా దేశమైన టాంజానియాలోని జాంజిబార్‌లో చోటుచేసుకుంది. మరో 78 మంది అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలయ్యారు. తూర్పు ఆఫ్రికా దేశం టాంజానియాలో సాధారణంగా సముద్ర తాబేళ్లను తింటుంటారు. ఇక్కడ లభించే సముద్ర తాబేళ్ల మాంసానికి మంచి డిమాండ్ కూడా ఉంటుంది. చుట్టుపక్కల దేశాల వాళ్లు కూడా తాబేలు మాంసం కోసం టాంజానియా వెళ్తుంటారు. పలు రకాల ఫ్లేవర్లలో టేస్టీటేస్టీ తాబేలు మాంసాన్ని ఇక్కడ అమ్ముతుంటారు. ఈ క్రమంలో ఒక షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. సముద్ర తాబేలు మాంసం తిని 9 మంది మరణించారు. మరో 78 మంది ఆస్పత్రి పాలయ్యారు. ఈ షాకింగ్ ఘటనతో ఒక్కసారిగా తూర్పు ఆఫ్రికా ఉలిక్కిపడింది. అస్వస్థతకు గురైన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. కాగా, ఈ ఘటనకు కారణం ఏమై ఉంటుందనే దానిపై దర్యాప్తు జరుగుతోంది. ఇదిలావుంటే తాబేలులో కిలోనిటాక్సియం అనే పదార్థం ఉంటుందని, దానివల్ల ఫుడ్ పాయిజనింగ్ జరిగి ఈ విషాదం చోటుచేసుకుని ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

# సికింద్రాబాద్ విశాఖ మధ్య పట్టాలెక్కిన మరో వందేభారత్

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**



దక్షిణ మధ్య రైల్వే సారథ్యంలో మరో రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పట్టాలెక్కాయి. సికింద్రాబాద్ విశాఖ మధ్య ఇప్పటికే వందే భారత్ రైలు నడుస్తుండగా, నేటి నుంచి మరొకటి అందుబాటులోకి వచ్చింది. దీంతో పాటు దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని కొన్ని స్టేషన్లను కలుపుతూ కలబురగి బెంగళూరు మార్గంలో కొత్త ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఉదయం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. వీటితో పాటు మొత్తం 10 వందే భారత్ రైళ్లను అహ్మదాబాద్ నుంచి ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. సికింద్రాబాద్ విశాఖ, కలబురగి బెంగళూరు, లక్నో డెహ్రాడూన్, పాట్నా లక్నో, న్యూ జల్‌పాయ్ గుడి పాట్నా, పూరి %- విశాఖపట్నం, రాంచీ వారణాసి, ఖజురహో ఢిల్లీ, అహ్మదాబాద్ ముంబై, మైసూర్ చెన్నై మార్గాల్లో మొత్తం 10 రైళ్లను మోదీ ప్రారంభించారు. మొత్తంగా వందే భారత్ రైళ్ల సంఖ్య 51కి చేరింది. ఇవి 45 మార్గాల్లో పరుగులు తీస్తున్నాయి. ఈ సందర్భంగా రూ. 85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వీటిలో కొన్నింటిని జాతికి అంకితం చేశారు. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో 9 పీఎం గతిశక్తి కార్గో టెర్మినళు, 11 గూడ్స్ షెడ్లు, రెండు జన ఔషధి కేంద్రాలు, 3 రైల్వే కోచ్ రెస్టారెంట్లను మోదీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. కొల్లం తిరుపతి మెయిల్ ఎక్స్‌ప్రెస్, పలు మార్గాల్లో రెండో లైను, మూడో లైను, గేజ్ మార్పిడి, బైపాస్ లైన్లను ప్రారంభించారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంట్లో ఈడీ సోదాలు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**



జార?ండ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అంబా ప్రసాద్ ఇంట్లో ఇవాళ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహిస్తోంది. రాంచీలో ఉన్న నివాసంలో కూడా తనిఖీలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రాంచీతో పాటు మరికొన్ని చోట్ల ఉన్న ప్రదేశాల్లో సోదాలు జరుగుతున్నాయి. హజారిబాగ్‌లో కూడా ఈడీ సోదాలు జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.



## మైండ్ డైట్‌తో జీవనశైలి వ్యాధులకు చెక్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఆధునిక జీవనశైలితో వ్యాధుల ముప్పు పెరిగిపోతుండటంతో పెద్దసంఖ్యలో ప్రజలు తమ ఆరోగ్య అలవాట్లను (Health Tips) మార్చుకుంటూ కఠిన ఆహార నియమాలు, డైట్ ప్లాన్‌లను అనుసరిస్తున్నారు. కీటో నుంచి డ్యాష్, మైండ్, మెడిటేర్రేనియన్ వంటి ఎన్నో డైట్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కొక్కరి ఫిట్‌నెస్ లక్ష్యాలు, ఆరోగ్యపరమైన అంశాల ఆధారంగా ఒక్కో డైట్ ప్లాన్ అనుసరించాల్సి ఉంటుంది. ప్రతి డైట్ ప్లాన్‌కూ ప్రయోజనాలతో పాటు ప్రతికూలతలూ ఉండటంతో పలువరు తరచూ తమ డైట్ ప్లాన్‌లను మార్చుతుంటారు.
ఇక హృద్రోగం నుంచి మధుమేహం, అధిక రక్తపోటు వరకూ పలు వ్యాధులను నివారించడంతో పాటు నియంత్రించే శక్తి కలిగిన డైట్‌గా మైండ్ డైట్ ప్రాచుర్యం పొందుతోంది. మెడిటెర్రేనియన్, డ్యాష్ డైట్లను మేళవిస్తూ కొన్ని మార్పులతో మైండ్ డైట్ ముందుకొచ్చింది. ఈ డైట్ ప్లాన్ ప్రధానంగా మొక్కల ఆధారిత ఆహారంతో డిజైన్ చేయబడింది. ఈ డైట్‌లో జంతు సంబంధ ఆహారాన్ని పరిమితం చేయడం, సంతృప్త కొవ్వులు, అదనపు చక్కెరలతో కూడిన ఆహారానికి దూరంగా ఉండాలి. ఇక మైండ్ డైట్ ప్రధానంగా బరువు తగ్గడంపై కాకుండా గుండె ఆరోగ్యం, మధుమేహం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంపై ఫోకస్ చేస్తుంది. నిర్ధిష్ట క్యాన్సర్ల నివారణకు మైండ్ డైట్ ఉపకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మైండ్ డైట్‌లో మనం తీసుకునే ఆహారం మితంగా ఉండటంపై ఫోకస్ పెట్టాల్సి ఉంటుంది. మైండ్ డైట్‌ను అనుసరించడంతో శరీరంలో వాపు ప్రక్రియను నివారించవచ్చు. ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, మినరల్స్, ఫైటో కెమికల్స్, ఆరోగ్యకర కొవ్వులతో కూడిన ప్లాంట్ బేస్డ్ ఆహారంతో హృద్రోగాల ముప్పు తగ్గుతుంది. కొలెస్ట్రాల్ కూడా తగ్గడంతో పాటు మధుమేహం, ఊబకాయం, రక్తపోటు వంటి సమస్యలు అదుపులోకి వస్తాయి.

## అరటి ఆకుల్లో భోజనం చేస్తే శరీరానికి ఎంత మేలంటే..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
అరటి ఆకుల్లో భోజనం చేయడం భారతీయుల్లో అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఆధునిక బిజీ లైఫ్‌లో అరిటాకు భోజనాలు అరుదైనా ఇప్పటికీ పల్లెల్లో, పండుగలు, శుభకార్యాల్లో అరటి ఆకుల్లో భోజనం వడ్డించడం చూస్తుంటాం. అరటి ఆకును ప్లేట్‌లా ఉపయోగిస్తూ ఆహార పదార్ధాలను వడ్డించడం దక్షిణాసియా దేశాల్లోనూ సంప్రదాయంగా వస్తోంది. అరటి ఆకులు సహజసిద్ధమైనవే కాకుండా బయోడీగ్రేడబుల్, విస్తృతంగా అందుబాటులో ఉండటం, పర్యావరణహితమైనవి కావడంతో వీటి వాడకం మేలైనదని నిపుణులు చెబుతున్నారు.
అంతేకాకుండా అరటి ఆకులు వాటర్ ప్రూఫ్ కావడంతో వీటిలో భోజనం చేయడం సౌకర్యవంతంగా ఉంటుంది. అరటి ఆకులో భోజనం చేయడం వంటకాల రుచిని, ఫ్లేవర్‌ను పెంచుతుంది. ఇక అరటి ఆకుల్లో భోజనం చేయడం ద్వారా ప్రయోజనాలను పరిశీలిస్తే అరటి ఆకులు సహజమైన డిస్ఇన్ఫెక్టెంట్‌గా చెబుతారు. ఇవి ఆహారంలో ఉన్న హానికారక బ్యాక్టీరియా నశించేలా చేస్తాయి.
అరటి ఆకుల్లో పాలీఫెనాల్స్, విటమిన్ ఏ, విటమిన్ సీ వంటి అత్యవసర పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. అరటి ఆకుపై భోజనం వడ్డించగానే



ఆకులోఉండే ఈ పోషకాల్లో కొన్ని ఆహారంలోకి చేరతాయి. కొన్ని సింథటిక్ ప్లేట్లతో పోలిస్తే అరటి ఆకులు ఎలాంటి టాక్సిన్స్‌ను, హానికారక కెమికల్స్‌ను ఆహారంలోకి విడుదల చేయవు. అరటి ఆకుల్లో భోజనం చేయడం ద్వారా జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. అరటి ఆకుల్లో ఉండే పాలీఫెనాల్స్ డైజెస్టివ్ ఎంజైమ్స్‌ను ప్రేరేపించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరిచి పోషకాలను మెరుగ్గా గ్రహించేలా చేస్తాయి.

## పచ్చికొబ్బరి చేసేమేలు తెలుసా..?



పచ్చి కొబ్బరి..! కొంతమంది ఈ పచ్చికొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చికొబ్బరిని వినియోగిస్తుంటారు. అయితే, కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని భయంతో ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. కానీ, నిపుణులు మాత్రం పచ్చి కొబ్బరితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు. పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ బయోటిక్ గా పని చేస్తుందని, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మ, జుట్టు సమస్యలను తగ్గించడంలో తోడ్పడుతుందని సూచిస్తున్నారు. మరి పచ్చి కొబ్బరితో ఉండే ఆ లాభాలేమిటో ఒకసారి తెలుసుకుందామా..?

రోగ నిరోధక శక్తి

పచ్చి కొబ్బరిని వీలైనప్పుడల్లా తింటూ ఉంటే శరీంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

### మంచి కొలెస్ట్రాల్

పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

### జీర్ణ శక్తి

పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

### అదుపులో థైరాయిడ్

చాలా మంది థైరాయిడ్ సమస్యతో బాధ పడుతూంటారు. ఇలాంటి వారికి పచ్చి కొబ్బరి బాగా సాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే పోషకాలు థైరాయిడ్ ను తగ్గిస్తాయి.

### మెదడు ఆరోగ్యం

తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా పని చేస్తుంది. అల్జీమర్స్ లాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

### పిల్లల ఎదుగుదలకు

ఎదిగే పిల్లలకు పచ్చి కొబ్బరి చాలా మేలు చేస్తుంది. పచ్చి కొబ్బరిలో వారికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దాంతో పిల్లల్లో ఎదుగుదల చక్కగా ఉంటుంది. రక్త హీనత సమస్య తగ్గుతుంది. అలాగే చిన్న వయసులోనే ఎముకలు, కండరాలు గట్టిపడతాయి. కావాల్సిన శక్తి లభిస్తుంది.

### చర్మం, కేశాల ఆరోగ్యం

పచ్చి కొబ్బరి తరచూ తినడం వల్ల చర్మం, కేశాలు ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం కాంతివంతమవుతుంది. వృద్ధాప్య ఛాయలు దరి చేరకుండా ఉంటాయి. జుట్టు రాలడం ఆగిపోతుంది.


## ఉపవాస వేళ ఇలా చేస్తే ఆరోగ్యకరం..!



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
రోజు ఉపవాసం ఉండే భక్తులు కొన్ని సూచనలు పాటించాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉపవాసం ద్వారా శరీరం డీటాక్సిఫికేషన్ అవడంతో పాటు బరువు పెరగకుండా చూసుకోవడం, జీవక్రియల వేగం పెరగడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అయితే ఆరోగ్యపరమైన సమస్యలు దరిచేరకుండా ఉపవాసం చేయడం మేలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పండుగల సమయంలో ఉపవాస వేళ ఎంపిక చేసుకునే ఆహార పదార్ధాల విషయంలో జాగ్రత్త వహించాలి.
ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఉపవాస దీక్షకు ముందు ఉపవాసం ముగిసిన తర్వాత తీసుకోవాలి. ఎనర్జీని రోజంతా కొనసాగించేందుకు బాదం, పనీర్, కర్డ్, నట్స్ వంటివి తీసుకోవాలి. బాదంలో ప్రతి 30 గ్రాముల్లో 6 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఇవి ట్రాన్స్‌ఫాట్స్ లేకుండా, ఆరోగ్యకర మోనోఅన్‌శాట్యురేటెడ్ కొవ్వులను కలిగిఉంటాయి. బాదం గుండె ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు చర్మం మెరిసేందుకు, మధుమేహ నియంత్రణకు మేలు చేస్తాయి.
ఉపవాసం విరమించే క్రమంలో ముందుగా నీరు తీసుకుని ఆపై తేలికపాటి ఆహారం తీసుకోవాలి. ప్రొటీన్లు, ఫైబర్, ఆరోగ్యకర కొవ్వులతో కూడిన సమతులాహారం తీసుకోవాలి. పండుగ వేళ స్వీట్లు అతిగా తింటే రక్తంలో షుగర్ లెవెల్స్ పెరిగే ముప్పు ఉండటంతో డేట్స్ వంటి సహజమైన స్వీటెనర్స్ తీసుకోవడం మేలు. ఉపవాసం ఉండే సమయంలో శరీ
శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలి. తగినంత నీరు తరచూ తీసుకోవాలి.

## హెల్దీ పావ్‌బాజీ ఇలా ట్రై చేయండి..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
పావ్‌బాజీ అంటే పిల్లలు, పెద్దలు అందరూ ఇష్టంగా తింటారు. అయితే ఇందులో వెన్న అధికంగా వాడటంతో పోషకాహార విలువల పరంగా దీనికి తక్కువ రేటింగ్ ఇస్తారు. దీన్ని తరచూ తింటే బరువు పెరగడం నుంచి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.
అలాగని మన ఫేవరెట్ స్ట్రీట్ ఫుడ్‌ను పూర్తిగా పక్కనపెట్టాల్సిన పనిలేదు. ఎప్పుడైనా ఒకసారి పావ్‌బాజీని ఎంజాయ్ చేయవచ్చు. అయితే ఇంట్లోనే పావ్‌బాజీని తయారుచేసుకుని తీసుకుంటే ఎలాంటి సంకోచం లేకుండా ఎంచక్కా తినేయవచ్చు. రుచితో రాజీపడకుండానే పావ్‌బాజీని ఆరోగ్యకరమైన స్నాక్‌గా మనం ప్రిపేర్ చేసుకోవచ్చు.
స్ట్రీట్‌ఫుడ్‌లో పావ్‌బాజీ తయారీలో అధికంగా నెయ్యి, వెన్న వాడుతుంటారు. వీటిలో ఉండే అనారోగ్యకర కొవ్వులు శరీరానికి హాని చేస్తాయి. మైదాతో దీన్ని చేయడం వల్ల కొలెస్ట్రాల్ పెరగడం, బరువు పెరగడం వంటి ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురవుతాయి. వీటన్నింటికీ చెక్ పెడుతూ టేస్టీ స్నాక్‌గా పావ్‌బాజీని ఇంట్లోనే ఇలా తయారుచేసుకుంటే ఎలాంటి సమస్యలు ఎదురవకుండా ఫేవరెట్ స్నాక్‌ను ఎంజాయ్ చేయవచ్చు.



**వెన్న వాడకాన్ని తగ్గించాలి**
**అధికంగా కూరగాయల వాడకం**
**మైదా బదులు గోధుమ పిండితో పావ్స్**
**ఉప్పు వాడకం తగ్గించాలి**
**సలాడ్‌తో కలిపి సర్వ్ చేయాలి**

## ఈ ఆహారంతో ఒత్తైన జుట్టు మీ సొంతం


**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఆరోగ్యకరమైన ఒత్తైన వెంట్రుకలు కావాలని కోరుకోని వారుండరు. కొందరికి సహజంగా ఒత్తైన జుట్టు వస్తే మరికొందరు అందుకోసం చేయని ప్రయత్నం అంటూ ఉండదు. కేశ సంపద పెంచుకునేందుకు చాలామంది కేశ సంరక్షణ ప్రోడక్ట్స్‌పై పెద్దమొత్తంలో ఖర్చు చేస్తుంటారు.
అయితే కృత్రిమ ప్రోడక్ట్స్‌ను వాడటం కంటే సహజ ఉత్పత్తులు, పదార్ధాలతో ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఆహార పదార్ధాలతో మన వెంట్రుకల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చు. గుడ్ల నుంచి తృణధాన్యాలు, పాలకూర వంటి ఎన్నో ఫుడ్స్ కేశ సంరక్షణకు ఉపయోగపడతాయి. ఎగ్స్ ఆరోగ్యకరమైన కేశ సంపదను సమకూరుస్తాయి. ఎగ్స్‌లో ఉండే విటమిన్ ఏ, ఈ, బయోటిన్, ఫోలెట్ ఒత్తైన జుట్టుతో మెరిసేలా చేస్తాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం, లేదా హెయిర్ మాస్క్‌లా వాటిని అప్లై చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చు. ఒత్తైన కేశాలను పొందాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలాంటే..



**ఎగ్స్**
**నట్స్**
**పాలకూర**
**ఉసిరి**
**డైరీ ప్రోడక్ట్స్**

## మొక్కల ఆధారిత డైట్‌ను ఇలా సెట్ చేసుకోండి..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
ప్లాంట్ బేస్డ్ డైట్ పేరుకు తగ్గట్టే మొక్కల నుంచి సేకరించిన ఆహారం ఆరోగ్యానికి మేలైనదని పలువురు ఈ డైట్‌ను ఫాలో అవుతుంటారు. మాంసం, పౌల్ట్రీ, డైరీ ఉత్పత్తులను పక్కనపెట్టి మొక్కల ఆధారిత ఆహారాన్ని ఎంచుకునే వారు పెరుగుతున్నారు. ఈ తరహా ఆహార నియమాలను అనుసరించేవారు వారానికి తగిన ప్రణాళికతో ముందుకెళితే ఆహార పదార్ధాల ఎంపిక సులువవుతుంది.
వీక్లీ మీల్ ప్లాన్ రూపొందించుకుని అందుకు అనుగుణంగా అవసరమైన పదార్ధాలు, సామాగ్రిని సిద్ధం చేసుకోవాలి. వారంలో ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌కు ఏమేం తీసుకోవాలో ఎంపిక చేసుకోవడం మేలు. ఈ క్రమంలో పలు రకాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, మొక్కల ఆధారిత ప్రొటీన్లను భాగం చేసుకోవాలి. వారానికి సరిపడా అవసరమైన వస్తువులను కొనుగోలు చేసేందుకు లిస్ట్ తయారుచేసుకోవాలి.



తాజా సరుకులను, తోఫు, లెంటిల్స్, నట్స్ వంటి మొక్కల ఆధారిత ప్రొటీన్‌లను సిద్ధం చేసుకోవాలి. ఇక ప్రాసెస్డ్ ఫుడ్ స్థానంలో పండ్లు, కూరగాయలు, హెూల్ గ్రెయిన్స్, నట్స్, సీడ్స్‌ను ఎంపిక చేసుకోవాలి. మీరు తీసుకునే మొక్కల ఆధారిత ఆహారంలో శరీరానికి అవసరమైన ప్రొటీన్, ఐరన్, క్యాల్షియం, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బీ12 వంటి పోషకాలు ఉండేలా చూసుకోవాలి.

## లెమన్ వాటర్ ఆరోగ్యానికి మేలు చేసినా పరిమితి మించితే..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నిమ్మరసం తీసుకుంటే బరువు తగ్గడం, జీర్ణవ్యవస్థ మెరుగవడడం నుంచి విటమిన్ సీ అందడం వరకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజాలు ఉన్నాయని చెబుతుంటారు. అయితే లెమన్ వాటర్‌ను మితంగా తాగుతూ ఆరోగ్య సమస్యలను బ్యాలెన్స్ చేస్తూ ఉండాలని అతిగా తీసుకుంటే ఆరోగ్యానికి అనర్ధదాయకమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిమ్మరసం అతిగా తాగితే గ్యాస్, అసిడిటీ సమస్యలు ఉన్నవారికి మరింత ఇబ్బంది ఎదురవుతుంది.
నిమ్మకాయల్లో సిట్రిక్ యాసిడ్ ఉండటంతో ఎక్కువగా తీసుకుంటే అసిడిటీ లెవెల్స్ పెరిగి జీర్ణసమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇక లెమన్ వాటర్ రుచిగా ఉన్నా పంటి ఆరోగ్యానికి ఇది మంచిది కాదు. రోజూ నిమ్మరసం తీసుకుంటే అందులో ఉండే ఆమ్లాలు పన్నును మరింత సెన్సిటివ్‌గా మార్చుస్తాయి. ఎనామిల్‌ను కాపాడుకునేందుకు నిమ్మరసాన్ని తరచూ తీసుకోకుండా జాగ్రత్తపడాలి. లెమన్ వాటర్ తీసుకుంటే శరీరం డీహైడ్రేషన్‌కు లోనవదని చెబుతుంటారు. ఇది నిజమే అయినా నిమ్మరసం అధికంగా తీసుకుంటే ఇందుకు విరుద్ధమైన ఫలితాలు కనిపిస్తాయి. నిమ్మరసంలో ఉండే డీటాక్సిఫైయింగ్ పదార్ధాలతో శరీరంలో కీలక ఎలక్ట్రోలైట్స్ విసర్జించబడి డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. ఇక లెమన్




వాటర్‌లో ఆమ్లాలు ఎక్కువగా ఉండటం వల్ల దీన్ని అధికంగా తీసుకుంటే ఎముకల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. నిమ్మరసాన్ని మితంగా తీసుకుంటే ఈ ఇబ్బందిని అధిగమించవచ్చు. నిమ్మరసం తీసుకుంటే కొందరిలో అల్సర్, హార్ట్‌బర్న్ వంటి ఇబ్బందులు తలెత్తవచ్చు. ఏదైనా లెమన్ వాటర్ పూర్తి ప్రయోజనాలను పొందాలంటే పరిమిత మోతాదులో తీసుకుంటూ సమతూకం పాటించడం మేలని నిపుణులు సూచిస్తున్నారు.

## మెగ్నీషియం లోపిస్తే శరీరంలో ఏం జరుగుతుంది..

### ఈ లోపానికి చెక్ పెట్టాలంటే..!

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
సమతులాహారం లోపిస్తే శరీరం పలు వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు లోనవుతుంది. హైపోమెగ్నీషిమియాగా పేరొందిన మెగ్నీషియం ) లోపంతో ప్రపంచవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ప్రజలు బాధపడుతున్నారు. కండరాలు, నాడీ వ్యవస్థ పనితీరు, ఎనర్జీ ప్రొడక్షన్, ఎముకల ఆరోగ్యానికి మెగ్నీషియం తగిన మోతాదులో ఉండాలి.
మెగ్నీషియం లోపం తలెత్తితే ఒళ్లు నొప్పులు, తీవ్ర అలసట, బలహీనత, నీరసం, గుండె దడ, వాంతులు, వికారం, కుంగుబాటు, ఆస్టియోపొరోసిస్ వంటి లక్షణాలు వేధిస్తాయి. మెగ్నీషియం లోపాన్ని నివారించేందుకు ఆహారంలో మెగ్నీషియం తీసుకోవాలి. ఇది శరీరంలో ఆమ్లాలను ప్రేరేపించి మెగ్నీషియంను శరీరం సంగ్రహించేలా చేస్తుంది. మెగ్నీషియంతో పాటు క్యాల్షియం సప్లిమెంట్లను తీసుకోవడం నిలిపివేయాలి.
తగినంత నీరు తీసుకుంటే మెగ్నీషియంతో పాటు పోషకాలను శరీరం సంగ్రహిస్తుంది. ఒత్తిడిని తగ్గించుకోవడం, విటమిన్ డీ తగినంత తీసుకోవాలి. సూర్యరశ్మి సోకేలా చూసుకోవడం ద్వారా శరీరం




మెగ్నీషియంను సంగ్రహించుకునేలా చూసుకోవచ్చు. ప్రేవుల ఆరోగ్యం బాగాఉంటే మెగ్నీషియం సహా పోషకాలను శరీరం మెరుగ్గా గ్రహిస్తుంది. ప్రేవు




# No People can be seen in Quarries

# Illegal World of Mining Mafia





**Chief Editor**
**Katta Raghavendra Rao**
**9063524196, 9908658888**

Hyderabad, Netidhthri :

Really speaking mining has become an illegal world and if observes granite mining is nothing but hell. Some poor people continue in this mining work even not caring for their lives. Some other people those who have lands just beside these mines without knowing the facts putting their lands in the hands of crooked business men and becoming victims of the play of land grabbing of mining mafia. It is unfortunate that farmers still have been becoming prey for the mining mafia who transformed into predators. In general quarries lies in faraway places where people movement is almost absent. Because of this reason, nobody knows what has been happening in such quarries. Except workers no other persons can enter into such mining places. There is no guaranty for lives of those people who dares to enter into such areas of mining rule. Accidents are very common in working places. Loss of life is also very common. How many of those workers lost their lives or how many are remaining out of total workers, getting such details is highly impossible. That to it is very difficult to reach such quarry place that located in thick forest area. This dangerous business is being run at the cost of number of innocent people where the mining mafia pockets remain full of profits but unfortunate innocent workers won't get sufficient amount to eke out their lives. They won't get share in the profits and it is not surprising that these workers don't know about bonus. They work like bonded labour and lead measurable life.

In the name of granite, violation of rules is very common and mining mafia won't care POT act. They always create hopes among common people and gets signature from them. For some time this mafia make them to experience lavishness. Finally they occupies such lands and through away such farmers on to the roads. No leader comes forward to give support to such helpless people. By giving their full support to mining mafia that helps them to grow much higher levels. For this purpose political leader receives plenty of amounts in the form of commissions. In this play, political leaders utilises the mafia like ATM and deceives the poor farmers. Mining mafia expects protection from law when ever problem arises. For this purpose they always want to keep political leaders in their hands. This is the main reason, for the payment of huge amounts to such leaders whenever they want. Even officials from bottom to top level also remain in favour of mining mafia for the want of commissions. The poor people who remain victims, never be able to step into police station to give complaint against such mafia. They can't ask even officials for small help.

An ordinary person can't meet Tahasidar of their region. Fed up with persistent losses if any small farmer kept his land into the hands of the mining business men, for want of more income, there ends the matter where his hope remain like oasis. Such lands never return to the possession of farmers. Even if they received their lands, they transformed into non cultivable one. This is the way how dealing with mining business men remain. As per the Government rules noot only mining business men but also other business people are not allowed to purchase assigned lands. Even knowing this fact mafia not caring the POT act and have been continuing their business on their own way in usual manner. For the protection of assigned lands there are number of powerful acts are in force. Unfortunate thing is that not only common people, even highly educated personalities also unaware of such acts. This is really an unfortunate thing. With irregular and illegal mining acts of mafia left the Elagandula tank totally destroyed. This tank is present in United Karimnagar district. Since seven decades water from this tank had been used for drinking purpose. Now the condition of this tank reached to measurable and there is lot of difference when compare to decade back tank. Now it is filled with full of dust and dirt.

This fresh water tank left like dirt pond. Why such important water tank turned into such measurable condition? Everybody knows the fact behind it. Really speaking involvement of those leaders in power in this business is the main cause for this evil plight. So nobody has dared enough to stop this illegal granite mining. Those leaders in power are the main cause for destruction of this water tank. The tank which once had been main source of drinking water for the people of this region now lost its identity because of blocked water resources from all around. Now people have been struggling for drinking water. The environment pollution caused by this granite mining caused serious health problems to the people. Like this the people of Karimnagar facing lot of hardships for drinking water. This illegal mining has caused for the destruction of lives of masses. Why spoiling the health of people and make campaign as they working for recovery of the people? In previous time business men always preferred in rightful business as per the legal formalities. But now situation completely changed. Preference for illegal business increased for want of more profits. This is the main reason for the plight of the people.

Scan QR to hear and read this news in our Natidhatri

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999